Reg. No. 1118.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక ఒకఅణా.

3ఆం/26

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, WEDNESDAY, 13-12-1944 No. 268

బుడాపెస్ట్‌వద్ద తీవ్రయుద్ధం

నగరానికి ఏడున్నరమైళ్లలో రష్యన్‌సేన

మాస్కో, డిసెంబరు 11: హంగరీ రాజధానికి రష్యన్‌సేనలు 7½ మైళ్ల దూరంలో చేరినవి. ఈ ప్రాంతంలో సోవియట్‌సేనలు కాలుస్తున్న ఫిరంగులపోరు బుడాపెస్ట్ నగరమంతటా ప్రతిధ్వనిస్తున్నదని మాస్కోలోని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నారు.

రష్యన్ సేనలు నగరప్రాంగణాన్ని దాటి ముందుకు రాకుండా చేయడానికి బుడాపెస్ట్ యుద్ధంలో జర్మనులు ఉత్తర పాంజర్ దళాలను ఈ రోజు ప్రయోగించారు. ఇప్పటికి చాలాకాలంనుంచి దాచి వుంచిన జర్మను ఫిరంగులు, టాంకులు, సోవియెట్ ఫిరంగిటాంకుదళాలను యుద్ధరంగానికి తరలి పోతున్నవి.

జర్మనులు ఇప్పటికేబుడాపెస్టు నగరం లోనివిలువైన పరిశ్రమయంత్రాలను, ఇతర సరఫరాలను అన్యప్రాంతాలకు చేరవేశారనీ, నగర రక్షణకు అవసరమైన యుద్ధ పరికరాలు మాత్రమే అక్కడ వున్నవనీ మాస్కోకు వచ్చిన కొన్ని వార్తలు తెలియజేస్తున్నవి.

ఫిరంగుల మార్మోత

బుడాపెస్టు యుద్ధంలో రష్యను ఫిరంగులు అతి భయంకరంగా విజృంభిస్తున్నవని వార్త. నగర ఉత్తరదిశ మొదలు, దక్షిణ పరిసరాలవరకు విస్తరించి వున్న అర్ధచంద్రాకార శ్రేణిలో సోవియెట్ ఫిరంగుల హోరు మార్మోగుతున్నది. ఉభయపక్షాలమధ్య 'కందకాల యుద్ధం' ప్రారంభమైంది. రష్యనులు అపారంగా సైనికబలాన్ని సైతం కేంద్రీకరిస్తున్నారు.

హంగేరీదీని యుద్ధగమనాన్ని గురించి కొత్త వార్తలేమి లేవుగాని, మొత్తమీద అక్కడ అతి భయంకరమైన సంఘర్షణ జరుగుతుండాలి. డాన్యూబ్ ఒడ్డువున్న రహదారులపైగా మార్షల్ మాలినోవిస్కీ సేనలు అజ్‌పెస్టుకనే పట్టణ పరిసరాలలో చేరినవి. ఇక్కడనుంచి ఎత్తైన బుడాపెస్టునది గడ్డపైకి ఈ సేనలు విజృంభించవచ్చు. వియన్నా నగరానికి బ్రాటిస్లావా కనుమ ముఖద్వారమని చెప్పవచ్చు.

బుడాపెస్టుకు వాయవ్యంగా మిత్రసేనలు ఈ కనుమకు చేరడానికి పోరాడుతూ స్థానిక విజయాలను సాధిస్తున్నవి. రష్యన్ బలాలు చెక్ రంగంలో కూడా త్వరలో మరొక మాట దూరవచ్చు.

ప్రాంకోపతనం

నేడుకాకున్నరేపుజరుగును

సినరు మారాప్రకటన

పారిస్, డిసెంబరు 11: జెనరల్ ఫ్రాంకో గారు తన రాజీనామాను దాఖలుచేయ సంసిద్ధతను మాపిరకు విషయం నిర్వివాదమైనదనియు, స్పెయినులో ఆతని పలుకుబడి పూర్తిగా తగ్గిపోయినదనియు, నేడుగాకున్న రేపు ఫ్రాంకో పదభ్రష్టుకు కాగలడనియు స్పెయిను రిపబ్లికను పక్షపు నాయకుడు సినరు మారాగారు నేడొక ప్రకటన గావించిరి.

పారిసులోనున్న స్పెయిను వర్తకసంఘంలో ఇంతవరకు ఫ్రాంకోపక్షానికి చేరినవారే పారిసులోని స్పెయినువర్తక సంస్థల ప్రతినిధులుగ పనిచేయుచుండిరి. ఈ వర్తకసంస్థలు వీని ప్రాతిభ్యమునుండి తొలగించు ఫ్రాంకోను ప్రతికూలపక్షములకు చేరినవారిని ప్రతినిధులుగ ఎన్నుకొనిరి.

ఇటలీ యుద్ధం

లండను, డిసెంబరు 11: ఎనిమిదవ సేనయున్న రంగంలో నేటిదినం తీవ్రమగు పోరాటం జరిగినదనియు, ఫెజగనైరు తిగ జర్మనులు సాగించిన తిరుగుదాడులు విఫలమైనవనియు అయిదవసేనయున్న రంగంలో గస్తీచర్యలు మాత్రము జరిగినవనియు నేటిదినము వెలువడిన అధికార ప్రకటన తెలుపుచున్నది.

ఇండాపట్టణ పతనం

బర్మాలో మిత్ర పురోగమనం

కాండీ, డిసెంబరు 11: మేజర్ జనరల్ ఫ్రాంక్ ఫెట్టింగ్స్ అధ్వర్యంకింద పోరాడుతున్న 36 వ బ్రిటిషుసైన్యం నాబా పట్టణంద్వారాను, నాబా జంక్షను ద్వారాను పురోగమించి ఇండా పట్టణాన్ని పట్టుకున్నది. ఇంచాలా శత్రువులు ప్రతిఘటించలేదు. ఇది నాబా జంక్షనుకు 4 మైళ్లు నైఋతిదిశగాను, మిత్రసేనలు 117 మైళ్లు అగ్నేయంగాను వున్నది. రంగూన్ - మాండలే- మిత్కిన్నా రైలుమార్గానికి ఇది అంతిమ స్థానం. ఈ రైలుమార్గం పొడవు మాండలే నుండి 208 మైళ్లు దక్షిణంగా వున్నది. ఆగస్టు 1 వ తేదీనుంచి మిత్రసేన ఈ ప్రాంతంలో 100 మైళ్లు పురోగమించిం దన్నమాట. కథా పట్టణాన్ని చేరడానికి ఇప్పుడు మిత్రసేనలకు మార్గం ఏర్పడింది. మిత్కిన్నా- మాండలే- రంగూన్ రైలుమార్గానికి కథాకుమధ్య శ్రాంచిలైను వున్నది. ఇది ఐరావతీనది ఒడ్డునవున్న పట్టణం.

ఇక బ్రిటిషుసేనలుప్రత్యేకంగా మాండలే పైకి విజృంభించవచ్చు. పిన్యేను ఆక్రమించుకున్నది మొదలు ఇప్పటివరకు జపాను సేనల ప్రతిఘటనే కనబడలేదు.

భామోప్రాంతంలో చైనాసేనలు భారీ ఫిరంగులను ప్రయోగించి స్వల్పవిజయాలను సాధించగలిగినవి.

అరకాన్ కోస్తాదేశాలకు చెందిన భారతీయ నౌకలు డిసెంబరు 4 వ తేదీ రాత్రి రామ్రీదీవి పశ్చిమతీరంలో వున్న మిన్‌బ్రిన్ పట్టణ శత్రురక్షణలపై తీవ్రమైన కాల్పులు సాగించినవి. ఈదీవి అక్యాబుకు 60 మైళ్లు ఆగ్నేయంగా వున్నది. శత్రు రక్షణలు నుగ్గునుగ్గు అయినవి.

డా॥ ఖరేగారు

న్యూఢిల్లీ, డిసెంబరు 11: రాజప్రతినిధి కార్యవర్గ సభ్యుడు డా॥ ఖరేగారు తన కరాచీ ప్రయాణాన్ని మానుకొనినట్లు ప్రకటింపబడినది. దక్షిణాఫ్రికా సమస్య విషయమై ఏర్పడుల పరిణామాన్ని గమనించుచుండుటకై ఢిల్లీ వదలి పోకూడదని ఉద్దేశముతో ఈ ప్రయాణాన్ని వీరు మానుకొనినట్లు తెలియుచున్నది.

సర్ సప్రూ కమిటీ

అలహాబాదు, డిసెంబరు 11: లాహోరు హైకోర్టు మాజీ న్యాయమూర్తి అగా హైదరుగారు సప్రూగారి మధ్యవర్తి సంఘములో సభ్యులుగ పనిచేయ అంగీకరించినట్లు ప్రకటింపబడింది. వీరితో కూడ కలసి ఇప్పటికి 26 మంది ప్రముఖులు సంఘ సభ్యత్వాన్ని అంగీకరించి యున్నారు.

సర్ విజయగారి అనారోగ్యం

బెజవాడ, డిసెంబరు 11: ఆంధ్రమహాసభ అధ్యక్షులు సర్ కె. విజయరాగారు కొన్ని రోజులనుండి అస్వస్థులై యున్నారనియు, ఈ కారణముల వలన నేడు కాకినాడ జరగిన త్రిదినసమావేశ ప్రతినిధి సంఘ సమావేశానికి అధ్యక్షత వహింపలేకపోయిరనియు, వారి స్థానంలో సర్ టి. పి. సింగరాయగారు అధ్యక్షత వహించి సమావేశాన్ని జరిపిరనియు వార్త వచ్చినది.

భారతనాయకుల వెంటనేవిడుదలచేయాలి

బ్రిటిష్ రాయబారికి అమెరికా ప్రముఖుల లేఖ

వాషింగ్టన్, డిసెంబరు 11: ప్రముఖులగు అమెరికనులు 127 మంది వాషింగ్టన్ నందలి బ్రిటిషు రాయబారి సాలిఫాక్స్ ప్రభువుకు లేఖవ్రాయుచు భారతదేశ నాయకులను వెంటనే తెరసాల నుండి విడుదల చేయవలెనని కోరుచున్నారు. 'భారత దేశనాయకులను విడుదలచేయవలెనను ఈ ప్రార్థనను వెంటనే తన ప్రభుత్వమునకు తెలుపవలసినదనియూ' లేఖలో అమెరికను ప్రముఖులు కోరుచున్నారు.

ఈ లేఖలో సంతకము చేసినవారిలో సుప్రసిద్ధ రచయితలు, పత్రికా రచయితలు, మతగురువులు మున్నగువారుకలరు. జాన్ గంథర్, లూయీ ఫిషర్, డారథీ థాంప్సన్, పెల్‌బర్ మున్నగువారు 127 గురు సంతకములు చేసియున్నారు.

లేఖ పూర్తిపాఠము

లేఖ పూర్తిపాఠము ఈ దిగువ నొసంగబడుచున్నది:

"భారత దేశమునందలి బ్రిటిషుప్రభుత్వము కాంగ్రెస్ నాయకులను, వేనకువేల కాంగ్రెస్ సభ్యులను విచారణ లేకుండ కారాగారములలో బంధించి యిప్పటికి రెండు సంవత్సరములైనది. ఇట్లు బంధింపబడిన వారిలో చాలమంది స్త్రీలును పురుషులును స్వాతంత్ర్యప్రజాసత్తాక ప్రభుత్వాశయముల యెడల గాఢానురక్తి కలిగియున్న విషయము, ఫాసిజమునకు ప్రతికూలురుగానున్న విషయము చిరకాలమునుండియు అందరికి తెలిసియేయున్నది. వీరిలో భారత జాతీయ మహాసభాధ్యక్షులగు మౌలానా అబుల్ కలామ్ ఆజాదు, పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు మహా నాయకులు, అనుచరబృందము విశేషముగా కలవారు కలరు.

యుద్ధాశయములకు సవాలు

ఈ విధముగా అనేకులను కారాగారములలో బంధించినందువల్ల పరిష్కారమైన సమస్యలేమియు లేవు. బ్రిటిషువారికిని భారతీయులకును మధ్య యేర్పడిన తీవ్ర వైమనస్యమును హెచ్చించుటకు మాత్రమని కారణభూతమైనవి. మరియు, ప్రపంచ స్వాతంత్ర్యమునకై జరుగుచున్న ఈయుద్ధములో భారతీయుల హృదయపూర్వకముగా పాల్గొనుటకు అని ఆటంకములు కలిగించినవి. ఆలస్యమైనప్పటికి ఈనైదీలను న్యాయము చేసినయెడల కోటాను కోట్ల ఆసియాప్రజలకు తిరిగి విశ్వాసము కలిగించుటకు చాలవరకు కారణభూతులయ్యెదరు. భారతదేశ నాయకులను నిరంతరముగా బంధించియుంచుట మనము చాటుచున్న యుద్ధాశయములకు సవాలుగా నున్నది. మానవహక్కులకు భంగము కలిగించునదిగా నున్నది. ఎన్నటైనను సరే నిజమైన నాగరికత పర్యవసించనున్న మానవహక్కులను రక్షించుటకు తప్పకపరము. ఈ విషయములను మిత్రమండలిలో చేరియున్న దేశములవారు రండరను క్రమింపవలెను, భారత స్వాతంత్ర్యము ఒక్క భారతదేశమునకు సంబంధించిన సమస్య మాత్రమేకాదు; మానవ స్వాతంత్ర్యమునకు సంబంధించిన సమస్య భారతదేశములో

(2-వ పేజీ చూడుడు)

బ్రిటిష్ కార్మికసభలో ఇండియా సమస్య ప్రసక్తి

ప్రభుత్వం విధానం : అధ్యక్షులు లాస్కీ విమర్శ

లండన్, డిసెంబరు 11: లేబర్ పార్టీ వార్షికసభ ఇక్కడ ఇవ్వాళ ఆరంభమైంది. ప్రొఫెసర్ హెరాల్డ్ జె. లాస్కీ సభకు అధ్యక్షుడు వెయ్యిమంది ప్రతినిధులు వచ్చారు. మిశ్రమ మంత్రివర్గమూ, ఎన్నికల విషయాల్లో లేబర్‌పార్టీ ఏవైఖరితో ఉంటుందనేది చర్చనీయాంశాల్లో ఒకటి.

ఈ సభ బ్రిటిషు లేబరుపార్టీ సమావేశాల్లోకి చాలా ముఖ్యమైంది. కార్యవర్గంవారికి కార్మిక విధానంలో తోడిన రెండంశాలను లాస్కీగారు సభికులకు చెప్పారు. (1) యూరపులో సంపూర్ణ విజయం లభించేవరకు చర్చిల్‌కు ఆసరాగా ఉండటం లేబరుపార్టీధి (2) తరవాత ఎన్నికల్లో లేబరు పార్టీ పాల్గొనాలి సోషలిస్టు రాష్ట్రాలను నిర్మించవలసి ఉంది. యుద్ధంలో జయంకోసం పూనుకున్నట్లే శాంతిసమయంలో జ్ఞానవికాసాల కోసం పాటుపడాలి. యుద్ధ దుష్ఫలితాలను శిక్షించాలి. యుద్ధం మళ్ళీ సంభవించకుండా ప్రయత్నించాలి. అయితే ప్రతీకార బుద్ధితో కసితీర్చుకోవాలని నిరూపించేశాంతి సోషలిస్టులకి ఇష్టంలేదు.

భారతదేశం బ్రహ్మాండమైన కారాగారంగా ఉండి ఆ బందిఖానా బీగాలు ఇక్కడ డౌనింగ్ స్ట్రీట్‌లో ప్రధానమంత్రి చేతిలో ఉన్నంతవరకు బ్రిటిషు సోషలిస్టులకు సుఖముండదు. క్రమానుగతంగా వస్తున్న బ్రిటనునే మళ్ళీనిలువరించటానికిగాని, మళ్ళీ ధనాధిపత్యం ఒకరిపరంగా ఉంచటానికిగాని మనం జర్మనీని ఓడించటంలేదు, జపానును ఓడించబోము అట్టి పద్ధతికి కొనసాగింపు ప్రజారాజ్యం కాదు ఫాసిజం-శాంతి నెలకొన్నప్పుడు మన ప్రజల జీవితాన్ని సంపూర్ణంగా ప్రజాభిప్రాయసారం తీర్చి దిద్దవలె. పాత పద్ధతి వారితో కలిస్తే సాధ్యం కాదు యుద్ధం జరుగుచున్నకొద్దీ దీని తాత్పర్యం లేబర్ పార్టీకి ఎక్కువ భావాత్మకంగానే ద్యోతకం అవుతుందని ఏషియా ఆఫ్రికా దేశాలల తలపులు తెలుపుచేయమని లాస్కీ చెప్పాడు. చైనా భారతదేశాల్లో దారిద్ర్యం ఉంటే బ్రిటనుకు కూడా దారిద్ర్యమేనని అన్నాడు.

లేబర్‌పార్టీనిర్మాణ ఎన్నికల విషయమై కార్యవర్గంవారు వెలువరించిన ప్రకటనను సభవారు బాహుళ్యంగ ఆమోదించారు. ఈ ప్రకటన ప్రతిపాదిస్తూ పార్లమెంటులో శ్రమతక్కువాయకుడు ఆర్థర్ గ్రీన్‌వుడ్ ఇలా చెప్పాడు. యుద్ధం ముగిసే పర్యంతం లేబర్‌పార్టీ యుద్ధసంకీర్ణంలో పాల్గొంటుంది. ఇప్పుడు లేబరుమంత్రుల్ని ప్రభుత్వం వదిలిరమ్మంటే చాలా తప్పు. అదువల్ల ఎన్నికలకి సన్నాహం చేసుకోము అని కాదు. మిశ్రమమంత్రివర్గం వదలివేస్తామని సమర్థంగా నోటీసు ఇచ్చినట్లు [illegible] వాడ్ సేగెస్టు అనే పార్లమెంటుసభ్యుడు సవరణ తెలిపాడు. చర్చిల్ ఫ్రాంకోని తెగపొగిడినందుకు నిందిస్తూ శత్రు సరోధాధ్యక్షమువారిని నిరసిస్తూ ఇట్టి వైఖరితో ప్రవర్తించే చర్చిల్ లేబరు పాల్గొనే ప్రభుత్వ నాయకుడుగా ఉండటానికి తగదని ఈయన నన్నాడు.

లేబర్‌పార్టీకి గౌరవప్రదంకాకట్టి, దేశక్షేమానికి అనుకూలించనట్టి విధానాలలో నాయకులు పాల్గొంటూ ఉండగా ఈ పార్టీ ఇట్టి అవమానం సహించగలదా అని ఆ న్యూబిన్ బెవాన్ సమర్థించాడు.

ఈ సభలో 28 లక్షల ఓట్లకు ప్రాతినిధ్యం ఉంది వీటిలో 25 లక్షలు ట్రేడ్స్ యూనియన్లవి. 3 లక్షలు స్థానిక లేబర్ పార్టీలవి.

ఒక్క విషయమే చర్చించి రేపటికి సభ వాయిదాపడింది.

భారతదేశ స్వపరిపాలనమునుగురించి రెండుమేజీలు చిత్తు తీర్మానాలు వచ్చి ఉన్నవి. దేశం అన్ని చోట్ల నుంచి ఈ తీర్మానాలు వచ్చినవి. ఇవన్నీ కలిపి ఒకే పెద్ద తీర్మానం వ్రాయవచ్చు. క్రిస్ప్ ప్రతిపాదన స్వరలో అమలుపరచమని కొన్నిట్లోను, వెంటనే అమలుపరచమని కొన్నిట్లోను ఉంది. కాంగ్రెసు బందీలను వదలుమని, కాటకం బాధ తప్పించుమని కూడా సూచించారు. ఈ తీర్మానాలను గురించి ముఖ్యమైన చర్చ జరగవచ్చు.

సార్, రోర్‌లవద్దతీవ్రయుద్ధం

ఆకెన్‌కు తూర్పుగా మిత్ర విజృంభణ

లండన్, డిసెంబరు 11: అమెరికన్ తృతీయ సైన్యానికి చెందిన టాంకు దళాలు వెల్వెర్టింగ్ పట్టణంవద్ద జర్మన్ సరిహద్దును చేరినవని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు. వెల్వెర్టింగ్ సార్‌గ్యూమైన్స్‌కు ఒక మైలు పశ్చిమంగా వున్నది. సప్తమ సైన్యానికిచెందిన ఉత్తరభాగాలు జర్మనీ సరిహద్దుపైకి, రైన్‌నదివైపే విజృంభించి పురోగమిస్తున్నవి.

హాజినో పట్టణం మిత్రవశమైంది. ఇది రాకపోకల సౌకర్యాల కూడలి దీని పతనంతో, రైన్‌నది వద్దనుంచి వాయవ్యదిశగా జర్మన్ సరిహద్దువరకు వున్న శత్రురక్షణ శ్రేణిలో గండి పడిందని చెప్పవచ్చు. అమెరికన్ భారీ ఫిరంగులు అనేక జర్మన్ భూభాగాలపై ఫిరంగివర్షం కురిపించగలుగుతున్నవి హాజినోకు వాయవ్యంగా వున్న మాజినో రక్షణశ్రేణి మిత్రఫిరంగుల అగ్నివర్షానికి గురి అవుతున్నది.

రోర్‌నది ప్రాంతంలో....

అమెరికన్ ప్రథమసైన్యరంగంలో జర్మనుసేనలు రోర్‌నది తూర్పు ఒడ్డుకు తిరోగమనం సాగిస్తున్నవి. ఇక్కడ మిత్రసేనలు 2000 గజాలదూరం ముందుకు పోయినవి.

సార్, రోర్‌నదీ ప్రాంతాల యుద్ధం భయంకరంగా ప్రజ్వలిస్తున్నదని పారిస్ నుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. యుద్ధరంగంలో మంచు పడి పేరుకుంటున్నప్పటికీ, యుద్ధ ఉధృతానికి ఏమాత్రమైన ఆటంకమూ కలగలేదు. దెబ్బపై దెబ్బ తీస్తూ జనరల్ హాడ్జి ఆధ్వర్యంకింద ప్రథమసైన్యం రోర్‌నదిని చేరుతున్నది. కొలాన్‌మైదానానికి రోర్‌నదికి మధ్యవున్న ఒక్క ఆటంకమూ ఈ రోర్‌నదే. వానా వంగిడీలేకుండా వాతావరణ పరిస్థితి బాగావున్న రోజున ప్రథమసైన్యానికి కొలాన్‌నగరం చూచాయగా కనిపిస్తున్నదనే చెప్పకచ్చు. జర్మకారాసాయనిక పారిశ్రామిక కేంద్రమైన ఫ్రాంక్‌ఫర్టుపై దాదాపు 600 మిత్ర విమానాలు విజృంభించి దాడిజరిపినవి.

ఆకెన్‌కు తూర్పుగా మిత్రసేనలు మరికొంతముందుకు పోయినవని జనరల్ ఐసెన్‌హోవర్ కార్యాలయ ప్రకటన. ఇండెన్ పట్టణాన్ని దాటిన మిత్రసేనకూడా 2500 గజాలు పురోగమించినది. సార్ లాటెర్న్ పట్టణంలో ఇప్పటికీ పోరాటం సాగుతున్నది. సార్‌కు తూర్పుగా మిత్రసేనల పరిస్థితి బలపడుతున్నది. సార్‌గీమండ్‌వద్ద సార్‌నదిని మిత్రదళాలు మరొకచోట కూడా దాటినవి. నదికి తూర్పుగావున్న పట్టణవీధులలో బాహాబాహి యుద్ధ జరుగుతున్నది. తీవ్రశత్రుప్రతిఘటనను ఎదుర్కొని మిత్రసేనలు హాజినోపట్టణాన్ని పట్టుకున్నవి.

రోర్‌నది తూర్పు ఒడ్డున జర్మనులు శమరక్షణ శ్రేణిని విస్తరింపజేస్తున్నారు. తృతీయసైన్యరంగంలో టాంకు, కాల్బల దళాల సహాయంతో జర్మనులు మూడే మూడు గంటల వ్యవధిలో డిల్లింజెన్‌వద్ద మూడుసార్లు ఎదురుదాడులు సాగించారు. బ్రిడ్జిహెడ్‌వద్ద 'హిట్లర్‌కుర్రవాడు' అనే నినాదాలు చేస్తూ మూడోసారి జరిపిన ఎదురుదాడిలో 80 జర్మన్‌సైనికులు హతులైనారు.

అమెరికన్ సేనలు నిన్న ఆక్రమించుకున్న స్ట్రాస్‌పట్టణంపైకూడా జర్మనులు ఎదురుదాడి సాగించారు. డ్యూరెన్‌కు ఈశాన్యంగావున్న పీర్ పట్టణంలో ఇంటింటివద్దనూ తీవ్రయుద్ధం జరుగుతున్నది.

ఆకెన్‌కు తూర్పుగా ప్రథమసైన్యం తిగిముట్టడి ప్రారంభించి జర్మన్ రక్షణలలోకి చొచ్చుకు వచ్చిందని జర్మన్ ప్రకటన తెలియజేస్తున్నది.

అమెరికన్ నవమ సైన్యరంగంలో రోర్‌నదిఒడ్డున జర్మనులు బహు పట్టుదలతో రోర్‌నది రక్షణలను నిర్మిస్తున్నారు.

ఆర్నేస్ మండలంలో ఫ్రెంచిసేనలు మ్యూస్‌ఫ్లర్ పట్టణంలో ప్రవేశించినవని పారిస్ రేడియో ప్రకటన. ఇది కోల్మార్ పట్టణానికి, వోజెస్ పర్వతశ్రేణికి మధ్యగా (కోల్మార్‌కు 10 మైళ్లలో) వున్నది.

గ్రీస్ విషయమై అలెగ్జాండర్ సేనానికి బ్రిటిష్ ప్రధాని చర్చిల్ సందేశము

లండన్, డిసెంబరు 12: గ్రీసులోని అన్నితెగలవారూ ఏకమై భవిష్యత్తులో శాంతికి భంగం రాకుండా ఉంటారన్న హామీ ఉండేటట్లయితే, సాధ్యమైనంత త్వరలో అక్కడ యుద్ధాన్ని ముగించవలసింది.' అని చర్చిల్ మధ్యధరా ప్రాంత మిత్రసైన్యాధిపతి ఫీల్డు మార్షల్ హరోల్డు అలెగ్జాండర్‌కు తెలియచేశాడట. ఈ విషయాన్ని 'డెయిలీమెయిల్' రాజకీయ విలేఖరి ఇవ్వాళ వెల్లడించాడు.

మధ్య ధరాప్రాంతంలో వుంటున్న బ్రిటిషుమంత్రి హరోల్డ్ మాక్మిలన్ ఇటలీ నుంచి వెళ్లిపోయినట్లు డెయిలీ టెలిగ్రాఫ్ రోమ్ విలేఖరి వ్రాశాడు.

ఏథెన్స, డిసెంబర్ 11: పైరేస్ ప్రాంతంలో గ్రీసు సైన్యాలు కొంచెం ముందంజ వేశాయనీ, కొద్ది మొత్తమీద పరిస్థితిలో మార్పు ఏమీలేదనీ జనరల్ స్కోబీ పకటించాడు.

తిరుగుబాటుదారులు ఏథన్సు విడత విడతగావచ్చి చేరుతున్నారట. వారు వచ్చే ప్రదేశాలకు గ్రీకుసైన్యాలు చేరనే లేదు.

గడచిన 48 గంటలలో ఇంకా చాలామంది ఈలాస్ సైనికులు ఏథన్స్‌లోనూ, ఆ ప్రాంతాలలోనూ ప్రవేశించారని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాశాడు. ఏథన్స నగరంలోనూ, చుట్టుపట్ల ఉన్న ఈలాస్ సైన్యాల సంఖ్య 20 వేలు ఉంటుందని అంచనా.

ఈలాస్ సైన్యాలు, ఈడిస్ నాయకుడు జనరల్ సెపోలిడిస్ జర్వాస్ ప్రదేశంపై చూపు పెట్టుకుని కదులున్నాయట. ఈ ప్రదేశం పశ్చిమ గ్రీస్‌లో ఎపిరస్ దీవిలో ఉంది. (2-వ పేజీలో)

రణరంగానికి చాంగ్‌కైషేక్

శత్రువును ప్రతిఘటించడానికి స్వయంగా సేనల నడుపవచ్చును

బొంబాయి, డిసెంబరు 11: 'చైనా ప్రధానమంత్రి చాంగ్‌కైషేక్ యుద్ధరంగానికి ప్రయాణం కలిగేటట్లు కనబడుతోంది. జపానువారి గమనం అంతకంటేగా ఉంది. దీనిని అరికట్టడానికి చాంగ్‌కైషేక్ స్వయంగా చైనాసైన్యాలను నడుపవలసి వస్తుందని తెలుస్తోంది.'

—అని పశ్చిమచైనాలో అమెరికా యుద్ధ విలేఖరిగా వున్నట్టి ఎం. ఎం. నెరూర్కర్ మొన్న 6-వ తేదీన కలుగజేశాడు

చైనా అనుకున్నట్టు జరగవచ్చునే చైనా జాతి, సమష్టిక పదిలక్షలూ అభిప్రాయపడుతున్నారు. చాంగ్‌కైషేక్ చైనా నేలపై తానే ఆధిపత్యం వహిస్తానని అందరూ నమ్ముకున్నారు అట్లా అనుకోవడానికి ఒకటే ఆధారంగా వుంది. చాంగ్‌కైషేక్ ఈమధ్య తాను చైనా అధ్యక్షుడ పదవినుంచి తప్పుకున్నాడు. ప్రస్తుత పరిస్థితి అస్యత విషమంగా ఉన్నందువల్ల తానే చైనాధిపత్యం వహించి, శత్రువును తీవ్రంగా నిరోధించడానికి సంకల్పించుకునే ఆయన ఆపని చేసివుంటాడు అని ప్రజల అభిప్రాయం.

క్వైచౌ రాష్ట్రంలో జపానీయుల వెనకడుగు

చుంకింగ్, డిసెంబర్ 11: రైలు మార్గం నంబజీ వెనకదారి తొక్కిన్న జపానివారు క్వైచౌ రాష్ట్రం నుంచి తరిమివేయడం జరిగినట్లు రాయిటర్ ప్రత్యేక విలేఖరివార్త. క్వాంగ్సీ క్వైచౌ పొలిమేరలో, క్వాంగ్సీలో ఉన్న, లూనైను చైనావారు పట్టుకున్నారట. ప్రధాన రస్తా వెంబడే వెనకడుగు వేస్తున్న మరొక జపానుదండు లైమింగ్ కనమదగ్గర ఉందని ఒకవార్త.

చమురుగొట్టం వేయడం చురుకుగా జరుగుతోంది

బొంబాయి, డిసెంబరు 11: భారతదేశంనుంచి చైనాకు చమురుగొట్టాన్ని వేయడం కృష్టిరంగా జరుగుతోందనీ లీడో-బర్మారస్తా నిర్మాణంకూడా చురుకుగా కొనసాగుతోందనీ చైనాలో అ. సె. విలేఖరిగా ఉంటున్న నెరూర్కరు 7 వ తేదీన వ్రాశాడు.

ఈ రస్తా క్రిస్టమస్ నాటికి ఉపయోగానికి రావచ్చునని ఒక ఊహ. రస్తా అధికంగా బ్రిటిషు ప్రాంతంలోనే ఉన్నప్పటికీ యాజమాన్యం అమెరికన్లదేనట. బర్మా పరిహద్దునుంచి కున్మింగ్ వరకుగల భాగం పైయాజమాన్యంలో చైనావారికి కూడా పాలుంటుందట. ఆ విషయమై అంత్య నిర్ణయం చాంగ్‌కైషేకుదేనట. చమురూ, గాసోలీన్ కాక, 75 శాతంశల సరఫరాలు చైనాకు ఇస్తున్నారట. ఈ విషయాలను మేజరు జనరల్ గిల్బర్టు వెల్లడించాడట.

క్వైయాంగ్, క్వైచౌలలో పరిస్థితి చాలా విషమంగా వున్నదనీ, జపాన్‌వారి ఇప్పటి ఆక్రమణ పోతే కున్మింగ్ వారికశకావడం ఎంతో కాలం పట్టదనీ కూడా అతడన్నాడు.

చుంగ్‌కింగ్‌కు ప్రమాదం

టైమ్స్‌పత్రిక వ్యాఖ్య

లండను, డిసెంబరు 12: జపానువారు కనక క్వైయాంగ్‌లో ప్రవేశించ గలిగితే ట్టబుజేలే, చుంకింగుకు దక్షిణం నుంచీ, ఉత్తరం నుంచీ, ప్రమాదం అధికమవుతుంది, అని 'లండను టైమ్స్' ఇవ్వాళ చైనా పరిస్థితిపై సంపాదకీయ వ్యాఖ్య చేసింది.

"యంత్రాల ధరలు అమెరికాలోనేఎక్కువ"

ఇతరత్రా చౌకగా దొరకవచ్చునట

ఇండియా ట్రేడ్ కమిషనర్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 11: "ఇండియాకు కొత్త యంత్రాలు కావాలంటే, ఇప్పుడప్పుడే మంచి సామగ్రి వస్తోందనకోళం ఏమికనిపించడంలేదు," అని న్యూయార్క్‌లోని ఇండియా వ్యాపార కమిషనర్ ఒక వార్తను పంపుతున్నాడు. పారిశ్రామిక పునర్నిర్మాణం విషయంలో భారతదేశం తనకు కావలసిన యంత్రసామగ్రిని దృష్టిలో పెట్టుకొని, విధానాన్ని సత్వరమే నిర్వచిస్తే బాగావుంటుందనికూడా ఇతడు తెలియజేస్తున్నాడు.

యంత్ర పరికరాల ఉత్పత్తిగల అమెరికాలో యెక్కువ అనీ, ఇతరత్రా నుంచి సామగ్రి చౌక ధరలకు లభ్యంకావని భావించడానికి వీల్లేదనీ తెలుపుతూ ఇతడు ఈక్రింది విషయాలను ప్రకటిస్తున్నాడు: యుద్ధానంతరం ఒకసారి ఉపయోగించిన సామగ్రి విరివిగా మార్కెటులోకి రావచ్చు. ఒకసారి ఉపయోగించినవైనప్పటికీ కొత్తవాటిమాటే పనిచేస్తవి. చైనా ఈ యంత్రాలు సరికొత్త పద్ధతులపై ఉత్పత్తి అయినవే ఎప్పుడో మూడు నెలలకో, ఆరు నెలలకో వచ్చే ఆర్డర్లను గురించి వివరాలు తెలియజేయడానికి అమెరికను పారిశ్రామిక వేత్తలు ఇష్టపడడంలేదు. వారికి వ్యాపారంలో విరామం లేకపోవడమే ఇందుకు కారణం. ఉత్పత్తి అయే పరికరాలను వీరు మంచి ధరలకు ఇక్కడే అమ్ముకో గలుగుతున్నారు. కూడా. అమెరికాకు రష్యాతో, చైనాతో, దక్షిణ రిపబ్లికను రాజ్యాలతో ముచివ్యాపారం సాగే అవకాశంవున్నది. మనకు కావలసిన ప్రధాన పరికరాలను అక్కడికివచ్చి స్వయంగా చూచికొని కొనడమే మంచిపద్ధతి. ముఖ్యంగా కావలసినవి విద్యుత్ యంత్ర పరికరాలు, రవాణా సౌకర్య పరికరాలు కాగితం, వస్త్ర పరికరాలు, పెట్రోలియం మొదలైనవి.

ఇండియాపై శత్రువిమాన దాడుల సంఖ్య 106

న్యూఢిల్లీ, డిసెంబరు 9: మొన్న గురువారంనాడు ఒరిస్సా కోస్తాపై జరిగిన దాడినికూడా కలుపుకొని భారతదేశంపై ఇప్పటివరకు మొత్తం 106 శత్రు విమాన దాడులు జరిగినవని 'అమృతబజారు పత్రిక' న్యూఢిల్లీ విలేఖరి ప్రకటిస్తున్నాడు.

లెయిటీ దీవి పోరు

లెయిటి, డిసెంబరు 12: యమషిటా శ్రేణి దక్షిణాగ్రం తప్పించి అమెరికా 2 వ, 22 వ దళాలు కలుసుకున్నవి. ఇక్కడ చిక్కుపడ్డ జపానువారిని ఓర్మాకు నగరరక్షకదళాన్నంతనూ తుడిచిపెట్టారు. యుద్ధపునరకు చాలా దొరికింది.

నౌకాదళాలు

లండన్, డిసెంబరు 11: ప్రాచ్యసాగరంలో బలవత్తరమైన నౌకాదళాలు రెంటిని బ్రిటిషు ప్రభుత్వం ఉంచుతోందనో మాచివార్తకుతోడు ఆస్ట్రేలియా ఇప్పటికి సాయమేగాక, జనవరిలో ఇంకా సౌకర్యాలు కల్పిస్తుందని ప్రధానమంత్రి చెప్పాడు.

ఆర్మాక్ అమెరికన్‌సేనల కైవసం

వాషింగ్టన్, డిసెంబరు 10: లెయీదీవి పశ్చిమకోస్తాలోగల ఆర్మాక్ పట్టణమును జపానుసేనల స్థావరం యీదినం అమెరికన్ దళాలచే ఆక్రమింపబడ్డది. మూడువైపులలోగల మిత్రబలాలు యికమీదట త్వరలో సంధించగలవు. వేలకు వేల జపాను సైనికులు చక్రబంధంలో చిక్కి చావును ఎదుర్కొంటున్నారు. ఆర్మాక్ వశపరుచుకొన్న 77 వ డివిజనుకు ఒక మైలు దూరంలో అమెరికన్ 7 వ డివిజను ఉన్నది. లూజాన్ ఆల్బురాకు పశ్చిమంగా నడుస్తున్న అమెరికన్ బలాలు ఆల్బ

నోటీసు

ముద్రాసు కార్పొరేషను

దిగువ గచ్చుచెనులకు మద్రాసు కార్పొరేషను, కమీషనరుగారిచే 1944 డిశంబరు 20 వేదీ, బుధ 3 గం॥ లకు బహిరంగ వేలంపాటలు తీసికొనబడును.

	ధరావతు మొత్తము.
1. రాయపురం, నీదల గృహము నకు మరమ్మత్తులు ...	రు. 75/-
2. పెరంబూర్, మెల్పట్టా డి పొన్నప్ప మొదలి వీధి, యందున్న హరిజన్ స్మశాన స్థలమునకు యింప్రూవు మెంట్లు.	రు. 100/-

వెంపరుగ అచ్చుపాచములు, షెడ్యూలు నకయిరా, యిజనీరుగారిపద్ద సెట్టు 1-కి రు 5/-ల వంతున చెల్లించి తీసికొనవచ్చును.

ప్రతి అయిటమునకు యెదురుగా తెలిపిన ధరావతు మొత్తము కార్పొరేషన్ ట్రెజరీలో చెల్లించి సదరు చలానా రసీదును టెండరుతో జతపరిచి పంపవలెను. టెండర్లు తెరచు సమయమున నగదు గాని, చెక్కు గాని, సర్దుబాట్లు గాని అంగీకరింపబడవు.

రిపబ్లిక్టింగ్సు, 9-12-1944. { జే. పి. ఎల్. మెనాయ్, కమీషనరు.

రజతోత్సవాహ్వానము

జగ్గయ్యపేట స్థానికోన్నతపాఠశాల

ది 17-12-1944 ఆదివారము

అధ్యక్షులు:-ఖాన్‌బహదూర్ ఎమ్. హుసయిన్ సాహెబ్, కృష్ణాజిల్లాబోర్డు అధ్యక్షులు.

ప్రారంభకులు:-శ్రీ చుండూరి వెంకటరెడ్డిగారు, బి. ఏ., (బెజవాడ)

ప్రాక్తన విద్యార్థులు, ప్రాక్తన ఉపాధ్యాయులు, పోషకులు, చందాదాతలు, సజ్జనులతోటి విద్యాసంస్థలు, పాఠశాలలు విచ్చేసి యద్దాని జయప్రదమొనరింప ప్రార్థింతులు.

డాక్టర్. రా. మురహరి,
రజతోత్సవ సంఘ కార్యదర్శి.

గనోక్వెల్

అన్ని సెగలను అద్భుతముగ తగ్గించును. అన్ని మందుల షాపులలో దొరకును.
-ఈశ్వర ఫార్మసీ, మద్రాసు.

ఉచితము

1945 దయరీ క్యాలెండరు. మా మెట్రో న్యూగోల్డు ఆభరణములను వ్యాప్తిపరచుటకుగాను, 1945 సం॥నకు దయరీ క్యాలెండరు ఉచితముగా పిచ్చుటకు నిశ్చయించినాము. నేడే ఆభరణముల కొంటిమ్పునకు దయరీ క్యాలెండర్లకు వ్రాయుడు.

Crystal Commercial Co.,
K. C. Amritsar.

కుష్ఠు లెప్రశ్యూర్ వాడుటవలన నవామేహ పుర్గు, జ్వర, పక్షవాతిలోనున్నను పూర్ణ నిర్మూలనము నిచ్చును. లక్ష్మీ అండ్ కంపెని, H. O. వార్తేరు R. S. Br. పి. బి. 137. మదరాసు. గాంధీనగరం — బెజవాడ.

ఆటోమాటిక్ పిస్టల్ (ఆత్మరక్షణకు):

దానంతట అరేతరవకు అరు మార్లు పేల్చును. మీరుదొంగలను, జంతువులను వీటి వల్లబెదిరించి మిమ్ములను కాపాడుకొనవచ్చును. లైసెన్సు అవసరంలేదు. వెల 2 పౌండ్లు ఒక్కటి 6 లు. వేరు రకము రు 8/- పైచిల్ రు. 12/- బోర్ పైజ రు. 1/4/-. 1 బొమ్మ రిష్టువారి ఉచితము. జాబులు యింగ్లీషులోవ్రాయుడు.

CALCUTTA WATCH CO. (Sec 396)
Post Box No. 12203. Calcutta.



COFFEE
RAW, ROASTED OR GROUND
Ours for Quality
PLANTERS COFFEE PROPAGANDA
GUNTUR. BRANCHES ALL OVER ANDHRA

గంటల పంచాంగం

తారణ సం॥ మార్గశిర బ॥ త్రయో॥ 1944 సం॥ డిసంబరు 13 బుధవారం

బు॥ త్ర తా 7.42 విశా సా 6 7 వర్జ్యం రా 10 20 మొ 12-2 కు

బు॥ చతుర్దశి డిసంబరు 14గురువారం

సు॥ చతు రా 8-36అనూ రా 7-33 వర్జ్యం రా 1-22 మొ 3-2 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ మార్గశిర బ॥ త్రయో॥

బుధవారము

భారతసమస్య: ప్రపంచాభిప్రాయం

కనులుండి కానని వారూ, చెవులుండి వినని వారూ తప్పితే, భారత సమస్యనుగురించి ప్రపంచంలో ప్రబుద్ధజనాభిప్రాయం ఏ విధంగావుందో తెలియని వారుండరు. భారత నాయకులను కారాగారబద్ధులను చేసిన దమొదలుకొని, అమెరికా మొదలైన దేశాలలో బ్రిటిషు ప్రభుత్వాధికారులు సాగిస్తూవచ్చిన దుష్ప్రచారం ఇంగితజ్ఞులగు అమెరికనులు చెవికెక్కలేదు. పత్రికాలా, గ్రంథప్రచురణలా, పత్రికా ప్రచారమా, బహిరంగ ఉపన్యాసాలా, ఒకటేమిటి, విదేశాలలో భారత జాతీయవాదాన్ని తారుమారు చేసేందుకై బ్రిటిషువారవలంబించని సాధనమంటూ లేదు. ఈ బహువిధ ప్రచార నిర్వహణానికి బ్రిటిషు ప్రభుత్వ లక్షలు వెచ్చించి వుండాలి. కాని, బ్రిటిషు అధికారుల ప్రయత్నం ఫలించలేదని ఇదివరకే స్పష్టమైంది. వ్యవహారవిదులైన అమెరికను ప్రముఖులెవ్వరూ బ్రిటిషువాదాన్ని విశ్వసించడం లేదు. భారత ప్రజానాయకులను జైళ్లనుంచి విడిపించవలసిందంటూ 127 గురు అమెరికను ప్రముఖులు అమెరికాలో బ్రిటిషుశ్రేయోభారియైన హాలిఫాక్సు ప్రభువు ద్వారా బ్రిటిషు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. జగత్ప్రసిద్ధి బడసిన రచయితలు, గ్రంథకర్తలు, పత్రికాధిపతులు, మతప్రచారకులనేకులు ఈ విజ్ఞప్తిని బలపరుస్తున్నారు. ఈ ప్రకటనను చూచిన పిమ్మటనైనా భారతదేశంపట్ల అమెరికా లోకశిష్ట జనాభిప్రాయాన్ని గురించి సందేహాలు నివర్తిఅయితీరాలి.

"భారత స్వాతంత్ర్యం భారత సమస్య మాత్రమేకాదు. మానవ స్వాతంత్ర్యానికి సంబంధించిన సమస్య. నిర్బంధము, అక్రమము ఇవి రెండున్నూ ఇండియాలో ప్రవర్తిల్లేటంతటివరకూ, యావత్ప్రపంచానికి ప్రమాదం వుండనే వున్నది." అని ఈ ప్రకటన కర్తలాడిన మాటలు కేవలం దర్శనాత్మాలుకావు; పరిణతమైన లోకజ్ఞతకు నిదర్శనాలు. భారత సమస్యను, దానితోబాటు యావదాసియాఖండ సమస్యను ఈ దృష్టితో వీక్షించనందువరకు మిత్రమండలి పేరిట నేడు నిర్వహించబడే యుద్ధమంతా వ్యర్థమే. బ్రిటిషు కార్మికపక్ష నాయకులలోనైనా నేటి ప్రపంచసంగ్రామాన్ని ఈ దృష్టితో పరికించే వ్యక్తులు కొందరు లేకపోలేదు. బ్రిటిషు కార్మికపక్ష మహాసభను ప్రారంభిస్తూ ప్రొఫెసర్ హెరాల్డు లాస్కీగారు ఈ యుద్ధాన్ని బ్రిటిషు కార్మికులకు రెండు అవర్గాల మధ్య ఏర్పడిన సంఘర్షణగా పరిగణిస్తున్నదన్నారు. ఇండియా, చైనాలలో ప్రజలనుభవించే దారిద్ర్యబాధ బ్రిటనను పీడించక తప్పదంటూ, ఆసియా, ఆఫ్రికాఖండాల జైళ్లు తలుపులను తెరవవలసిందని లాస్కీగారు దర్శించారు.

ఏ మహదాశయాలు సాధించేటందుకై బ్రిటను, అమెరికాలు నేడీ యుద్ధంలో దిగినట్లు ప్రకటిస్తున్నవో ఆ స్వాతంత్ర్యం, ఆ ప్రజాస్వామ్యం కోసరమే భారత జాతీయనాయకులు పెక్కుసంవత్సరాలుగా పాటుబడుతున్నారు. బ్రిటను, అమెరికాలు యుద్ధంలో దెయిచేసుకొని ఏ నియంతృత్వాన్నీ, ఏ ఫాసిజాన్నయితే నిర్మూలించ నడుకట్టినవో ఆ నియంతల పాలనకూ, ఆ ఫాసిస్టు సిద్ధాంతాలకూ భారత జాతీయ నాయకులు ప్రబల విరోధులు. ఈయుద్ధంలో విజయంపొందటంవల్ల బ్రిటను, అమెరికాలు ప్రపంచంలో ఏ సుస్థిరమైన శాంతిని స్థాపించ సంకల్పించినవో ఆశాంతి భారత సహకారం లేనిది సిద్ధించబోదు. అట్టి భారతనాయకులను రెండేండ్లకుపైగా బ్రిటిషు కారాగారాల్లో దాచుఫిర్యాదు లేకుండా నిర్బంధించి వుంచినందుకు బ్రిటిషు ప్రభుత్వం ప్రపంచ జనాభిప్రాయానికి ఉత్తరవాది కాకతప్పదు. బ్రిటిషు ప్రభుత్వం నైతికంగా తన బాధ్యతను గుర్తించినా గుర్తించకపోయినా, యుద్ధంలో విజయప్రాప్తికైనా భారతప్రజలతో సమాధానపడి, భారత సహకారం పొందటం అవసరమని ఇదివర కనేక మారులు హెచ్చరించి వున్నాము. బ్రిటిషు భారతదేశాల మధ్య వైమనస్య మిప్పటికే కుతికలకంటి వున్నది. భారత నాయకులను చెఱ విడిపించి, భారత ప్రజాభీష్టాన్ని పాలించని పక్షంలో, ఈ రెండుదేశాల భవిష్యత్సంబంధం ఏవిధంగా పరిణమించుతుందో చెప్పలేము. 'భారతదేశం ఒకపెద్ద కారాగృహంగా వుండేంతవరకు బ్రిటిషు సామ్యవాదులు సంతోషంగా వుండలేరు. ఈ కారాగృహానికి తాళంచెవులు వాషింగ్టన్లోనో వున్నవి.' అని కార్మిక నాయకులైన హెరాల్డు లాస్కీగారు ప్రకటిస్తున్నారు. నిజమే. కాని, కార్మికపక్షం భారత సమస్యపట్ల కేవల సానుభూతిని ప్రకటించి ప్రయోజనం లేదు. భారత సమస్యా పరిష్కారానికై కార్మికపక్షం తన ధర్మాన్ని నిర్వర్తించిందని లాస్కీగారైనా అనలేరు.

గ్రీసు పరిస్థితి

1 వ పేజీ తరువాయి

రాత్రి అల్లా ప్రశాంతంగా గడిచిపోయింది. తెల్లవారగట్ల బ్రిటిషుసేనలు ఏథెన్స్ పురపొలిమేరలలో బహు ఉద్ధతితో చరించాయి. నిన్న పొద్దుగూకినదలగా ఆకస్మికపోకీ పేల్పులు చాలా అరుదుగా వినపడినాయి. మొత్తం 16 గంటలసేపు విరామం ఉండింది. ఇంతవరకు ఇంతకు మునుపు ఎన్నడూ దొరకలేదు.

బ్రిటిషువారికి పైకిసహాయం వస్తోంది.

కాలోనికానుంచి గ్రీసు ఉద్యోగులకు ఉద్వాసన

పిరాక్స్, డిసెంబరు 12: కాలోనికా లోని జనసందడంతో గ్రీసు ఉద్యోగులను అక్కడి బ్రిటిషువారు సముద్రంమీదుగా గ్రీసుకు పంపారని కాలోనికానుంచిఇక్కడికి వచ్చిన ఒక మేజర్ అన్నాడు. మరి కొందరు దేశపు ఉద్యోగులను ఈ ఆపపక్షంవారు ఖైదీలుగా పట్టుకున్నారట.

కాలోనికాలో పరిస్థితి శాంతంగానే ఉన్నట్లు కనపడినప్పటికీ, తిరుగుబాటు దారుల నియంత్రృత్వమే సాగుతూందట.

లాస్కీగారు ఈయుద్ధాన్ని బ్రిటిషు కార్మికవర్గం రెండు అవర్గాల మధ్య ఏర్పడిన సంఘర్షణగా పరిగణిస్తున్నదన్నారు. ఇండియా, చైనాలలో ప్రజలనుభవించే దారిద్ర్యబాధ బ్రిటనను పీడించక తప్పదంటూ, ఆసియా, ఆఫ్రికాఖండాల జైళ్లు తలుపులను తెరవవలసిందని లాస్కీగారు దర్శించారు.

ఏ మహదాశయాలు సాధించేటందుకై బ్రిటను, అమెరికాలు నేడీ యుద్ధంలో దిగినట్లు ప్రకటిస్తున్నవో ఆ స్వాతంత్ర్యం, ఆ ప్రజాస్వామ్యం కోసరమే భారత జాతీయనాయకులు పెక్కుసంవత్సరాలుగా పాటుబడుతున్నారు. బ్రిటను, అమెరికాలు యుద్ధంలో దెయిచేసుకొని ఏ నియంతృత్వాన్నీ, ఏ ఫాసిజాన్నయితే నిర్మూలించ నడుకట్టినవో ఆ నియంతల పాలనకూ, ఆ ఫాసిస్టు సిద్ధాంతాలకూ భారత జాతీయ నాయకులు ప్రబల విరోధులు. ఈయుద్ధంలో విజయంపొందటంవల్ల బ్రిటను, అమెరికాలు ప్రపంచంలో ఏ సుస్థిరమైన శాంతిని స్థాపించ సంకల్పించినవో ఆశాంతి భారత సహకారం లేనిది సిద్ధించబోదు. అట్టి భారతనాయకులను రెండేండ్లకుపైగా బ్రిటిషు కారాగారాల్లో దాచుఫిర్యాదు లేకుండా నిర్బంధించి వుంచినందుకు బ్రిటిషు ప్రభుత్వం ప్రపంచ జనాభిప్రాయానికి ఉత్తరవాది కాకతప్పదు. బ్రిటిషు ప్రభుత్వం నైతికంగా తన బాధ్యతను గుర్తించినా గుర్తించకపోయినా, యుద్ధంలో విజయప్రాప్తికైనా భారతప్రజలతో సమాధానపడి, భారత సహకారం పొందటం అవసరమని ఇదివర కనేక మారులు హెచ్చరించి వున్నాము. బ్రిటిషు భారతదేశాల మధ్య వైమనస్య మిప్పటికే కుతికలకంటి వున్నది. భారత నాయకులను చెఱ విడిపించి, భారత ప్రజాభీష్టాన్ని పాలించని పక్షంలో, ఈ రెండుదేశాల భవిష్యత్సంబంధం ఏవిధంగా పరిణమించుతుందో చెప్పలేము. 'భారతదేశం ఒకపెద్ద కారాగృహంగా వుండేంతవరకు బ్రిటిషు సామ్యవాదులు సంతోషంగా వుండలేరు. ఈ కారాగృహానికి తాళంచెవులు వాషింగ్టన్లోనో వున్నవి.' అని కార్మిక నాయకులైన హెరాల్డు లాస్కీగారు ప్రకటిస్తున్నారు. నిజమే. కాని, కార్మికపక్షం భారత సమస్యపట్ల కేవల సానుభూతిని ప్రకటించి ప్రయోజనం లేదు. భారత సమస్యా పరిష్కారానికై కార్మికపక్షం తన ధర్మాన్ని నిర్వర్తించిందని లాస్కీగారైనా అనలేరు.

గ్రీసులో బ్రిటిషు ప్రభుత్వం

చర్య చాలా ఆశాంతికరం: ఉండనీ అక్కడ వెంటనే వైరాలు కట్టిపెట్టి విముక్తదేశాల స్వంత వ్యవహారాలలో కల్పించుకోకుండా ఉండుకోవాలనీ తెలుపుతూ ఫీల్డ్‌మార్షల్ చేకర్ గట్టితీర్మాన మొకటి ప్రతిపాదించాడు. ఈయన రణానంతరం పార్లమెంటరీ కార్యదర్శి, గ్రీసు వ్యవహారాలు బాగా అవగాహనపు అయినవాడు. లేబర్ పార్టీలో ఈయన అంతర్జాతీయ వ్యవహారవేత్త ఈ తీర్మానాన్ని కార్యవర్గ సభలో చర్చించ నిశ్చయిస్తే లేబరు మంత్రులు ఏంచేస్తారనేది ఇప్పుడిప్పుడు తెలియరు కొంద రేలాగో తీర్మానాన్ని ప్రతిఘటిస్తారు. హోంమంత్రి మారిసన్ సామాన్యసభ్యుడుగా వ్యతిరేకించి ప్రసంగించవచ్చు. మంత్రివర్గానుంచి లేబర్ మంత్రులు తప్పుకోవాలని పట్టుబట్టే అంతగా ఒత్తిడి ఉండదు కాని తీర్మానం నెగ్గితే లేబర్ మంత్రులపు చిక్కే.

అమెరికన్‌ల విజ్ఞప్తి

1 వ పేజీ తరువాయి

నిర్బంధవిధానమును, అన్యాయమును సాగనిచ్చినంతవరకు ప్రపంచమునందలి ప్రతి చోట ఉపద్రవము వాటిల్లు నవకాశము కలదు.

ఇటీవల గాంధీజీ ఆరోగ్యకారణము లకుగాను చెరసాలనుండి విడదల చేయబడెను. విడుదలయైనమీదట, భారత రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కారముపై దృష్టి యుంచి ఆయన అనేక ముఖ్య సూచనలు గావించియుండెను. ఈ సూచనలను సాధ్యమైనంత సమగ్రముగా పరిశీలించుటకుగాంతి ప్రధానముగా కన్పట్టుచున్నది. ఇప్పుడు చెరసాలలలో నున్న నాయకులతోను, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులతోను సంప్రదించు నవకాశము గాంధి మహాత్ముడికి కలుగజేసినయెడల ఈ పరిశీలనము సుకరమగును. ఈ నాయకులను విడుదలచేసి యెడల, ప్రతిష్టంభనా పరిష్కారమును తాను వాంఛించుచున్నట్లు బ్రిటను చెప్పుచున్న మాటలు సద్భావపూర్వకములే అను విషయము స్పష్టమగును. ప్రతిష్టంభనము పరిష్కారమైన యెడల కేవలము యుద్ధనిర్వహణమునందుమాత్రమే గాక, స్థిరమగు శాంతిస్థాపనమునందుగూడ మిత్రదేశములకు ప్రత్యక్షలాభము కలుగును. కనుక, భారతదేశ నాయకులను ఇంటనే విడుదల చేయవలెనని మేము గావించుచున్న ఈ విజ్ఞప్తిని మీ ప్రభుత్వమువారికి పంపవలెనని కోరుచున్నాము.

(ఒ. ప్ర. వి)

గ్రీసు సందర్భంలో ప్రాతికూల్యం

లేబర్‌పార్టీలో చీలికలా?

లండన్, డిసెంబరు 10: గ్రీసు ఇటలీ బెల్జియం జేరాల్లో బ్రిటిషు కల్పించుచున్నందున లేబర్‌పార్టీలో తీవ్రంగా వాదోపవాదాలు చెలరేగవచ్చు. ఈ విషయమై లేబర్‌పార్టీలో చీలిక ఏర్పడవచ్చు. మ్యూనిక్ ఉదంతం తర్వాత బ్రిటిషు లేబర్‌పార్టీకి ఇంత విపత్తి దాపరించి యుండలేదు

బ్రిటన్ చేసింది తప్పని లేబర్ పక్షం వారు ఇతర పార్టీలవారూ భావిస్తున్నారు. చర్చిల్ చర్యను కన్సర్వేటివ్ పార్టీలో శంకించినవారున్నారు. బైరున్ పత్రిక ప్రబలంగా ఒకే పద్ధతిని ప్రభుత్వ విధానం ప్రతిఘటిస్తోంది.

కామన్సులో ప్రభుత్వ ప్రతికూలంగా ప్రతిపాదించిన పరవణ వీగిపోవటం ప్రజాభిప్రాయానికి తార్కాణం కాదు చాలా ప్రద్ధులైన అతివాదులు యుద్ధం సత్వరమే ముగియటానికి ఎక్కడ అభ్యంతరమోనని ప్రభుత్వాన్ని ఎదిర్చలేదు.

విదేశాలగ నీతిని నిరసిస్తున్నా ప్రభుత్వానికి ప్రతికూలంగా ఓటు చేయటం చాలా మందికి ఇష్టంలేక పోయింది. అందువల్లనే లేబరు సభ్యులు పలువురు కామన్సుసభకు రాలేదు. ఎంతో ముఖ్యమైనదన్న గ్రీసు చర్చలో సభలో ఉన్నవారు కొద్దిమందే. ప్రభుత్వంలో పాల్గొంటున్న లేబరు పక్షీయులు మాత్రమే ప్రభుత్వానికి ఓటులేశారు. వ్యతిరేకించిన వారిని లేబరు పార్టీ దండించదు.

అయితే వార్షికసభలో చర్చించినప్పుడు పార్టీలో చీలిక పెద్దజేరావచ్చు చర్చిల్ విధానానికి ప్రాతిపదికగా హెచ్చుగా ఉంది. సభవారు ఊరంగా నిరోధం పలికి బుచ్చితే లేబరుమంత్రులు ఆపరేక పోవచ్చు. గ్రీసు ప్రధానమంత్రిని, బెల్జియం ప్రధానిని సమర్థిస్తున్న కాబట్టి సోవ్జాను నిరసిస్తున్నా ప్రభుత్వం అవలంబించిన నీతితో మాకేమీ ప్రస్తక్తిలేదని స్పష్టం చేయవలసిందిగా పార్టీవారు లేబరు మంత్రులను ఆదేశిస్తే మంత్రివర్గం భగ్నమగుట తప్పదు.

ఎన్నికలవరకూ ప్రభుత్వాధికారంకన్సర్వేటివ్ పార్టీపరంచేసి లేబరు మంత్రులు ఊరకోవటం కన్సర్వేటివులకు ఇష్టమవుతుంది. కన్సర్వేటివులిపుడిప్పుడు కనుకనే ఇవుకు పదవులు వదులుకోవాదని మంత్రులవారు. ఇంకుర్చల ప్రస్తుతం ఇలాగే సాగుతుందేమో.

గ్రీసులో బ్రిటిషు ప్రభుత్వం చర్య చాలా ఆశాంతికరం: ఉండనీ అక్కడ వెంటనే వైరాలు కట్టిపెట్టి విముక్తదేశాల స్వంత వ్యవహారాలలో కల్పించుకోకుండా ఉండుకోవాలనీ తెలుపుతూ ఫీల్డ్‌మార్షల్ చేకర్ గట్టితీర్మాన మొకటి ప్రతిపాదించాడు. ఈయన రణానంతరం పార్లమెంటరీ కార్యదర్శి, గ్రీసు వ్యవహారాలు బాగా అవగాహనపు అయినవాడు. లేబర్ పార్టీలో ఈయన అంతర్జాతీయ వ్యవహారవేత్త ఈ తీర్మానాన్ని కార్యవర్గ సభలో చర్చించ నిశ్చయిస్తే లేబరు మంత్రులు ఏంచేస్తారనేది ఇప్పుడిప్పుడు తెలియరు కొంద రేలాగో తీర్మానాన్ని ప్రతిఘటిస్తారు. హోంమంత్రి మారిసన్ సామాన్యసభ్యుడుగా వ్యతిరేకించి ప్రసంగించవచ్చు. మంత్రివర్గానుంచి లేబర్ మంత్రులు తప్పుకోవాలని పట్టుబట్టే అంతగా ఒత్తిడి ఉండదు కాని తీర్మానం నెగ్గితే లేబర్ మంత్రులపు చిక్కే.

లండన్‌లో భారత రచయితల సంఘం

నిర్మాణంలో చేచేలు

లండన్, డిసెంబరు 11:—లండన్‌లో ఈన్న భారత జర్నలిస్టులు రచయితలూ చేరి తమ సంఘాన్ని పునరుద్ధరించారు. జనవరి మొదటివారంలో భారతీయ, ఆంగ్లేయ జర్నలిస్టుల సభా సంఘం యావజ్జీవన్యాన జరుగనుంది. ఇండియాలో వార్తల సెన్సార్ షిప్‌ను చర్చించడానికే ఈ సమావేశం జరుగతూవుంది. "ఇండియన్ ఫ్రంట్సు సంపాదకులు చౌదరీ అక్బర్ ఖాన్ గారిని ఈ సంఘానికి అధ్యక్షులుగ ఎన్నుకున్నారు

బ్రిటన్‌లోని భారతీయ జర్నలిస్టుల రచయితల సంఘం ఒకటి ఏర్పడి దరిగత నాగం ప్రకటింపబడేవరకి భారతీయ పత్రికారచయితల్లో కొంత సంచలను కలిగింది. విచిత్రం ఏమంటే ఈ సంఘాన్ని ఏర్పాటుచేసిన వారికి పత్రికారచనతో ఎలాంటి సంపర్కమూ లేదు సర్ హరిసింగ్ గౌరుగారు ఈ సంఘానికి అధ్యక్షులనీ, బి. బి. చౌదరీ మరికొందరు కార్యవర్గ సభ్యులనీ కూడా ప్రచురింపబడింది.

అందునిమిత్త భారతదేశంలో ప్రకటింపబడుతున్న పత్రికలకూ, భారతదేశంలోని వార్తాప్రచార సంస్థలకూ లండనులో విలేఖరులుగావున్న వారిందరూ బ్యాండ్స్ హోటల్‌లో సమావేశమైనారు. చర్చల సందర్భంలో ఈ సంఘం అంటే ఎలాంటి కోపం ఏర్పడిందీ వెల్లడి అయింది. సంఘానికి అధ్యక్షులు అయిన హరిసింగు గారూ ఆ సంఘంతో తనకేమీ సంబంధం లేదంటూ ఒక ప్రకటన చేసినకూడా తెలిపవచ్చింది "నేమనల్ ట్రేడ్ యూనియన్ క్లబ్‌లో జరిగిందన్న సమావేశానికి నన్ను పిలవనూ లేదు. ఆ సమయంలో నేనక్కడ ఉండనూలేదు. తరువాత పి. బి. సిల్‌గారికీ డియం. సేన్‌గారికీకూడా నేనీ సంఘానికి అధ్యక్షులుగా పని చేయలేనని వ్రాసినాను

భారతీయవార్తా ప్రచారసంస్థ విలేఖరి ఒకరు ఈ సంఘం ఏర్పాటును విమర్శిస్తూ భారత జర్నలిస్టు లెర్పాటికి ఆహ్వానంరాలేదని అసలు వారెర్పాటికి సంఘం ఏర్పాటును గురించి తెలియజేయలేదనీ అన్నారు కార్యవర్గ సభ్యులందరూ విద్యార్థులనీ చౌదరీగారు మాత్రం ఏ పత్రికతో సంబంధంలేక 'స్వేచ్ఛావిహారి'గా ఉన్నారని కూడా ఈయన పలుకుచేశారు.

రష్యా ఫిన్లాండ్ యుద్ధ విరామఒడంబడిక అమలు

మాస్కో, డిసెంబరు 12: రష్యారో జరిగిన యుద్ధవిరామ ఒడంబడికను ఫిన్లాండు అమలు జరిపి శాంతి సమయ సైన్యాన్ని మాత్రమే మిగిల్చి మిగతాసైన్యాన్ని రద్దుచేసిందని మాస్కోరేడియో ప్రకటిస్తున్నది.

పెరల్‌హార్బర్, డిసెంబరు 12: జపాను రాజధానికి 750 మైళ్లు దక్షిణంగా ఇవోజిమా దీవిపై మిత్రబాంబు విమానాలు దాడి జరిపినవి.

విదేశములలో భారతీయులకు పారిశ్రామిక శిక్షణము

అమెరికాలో భారత శాస్త్రజ్ఞుల రాయబారపు ప్రకటన

చికాగోనుంచి, డిసెంబరు 11: భారత శాస్త్రజ్ఞుల రాయబారవర్గ ముఖ్యులు డా॥ నజీర్ అహమ్మద్, సర్ శాంతిస్వరూప్ భట్‌నాగర్, సర్ జె. సి. ఘోష్, ప్రో॥ ఎస్. కే. మిత్రా, ప్రో॥ ఎమ్ సాహా, ప్రో॥ జె. ఎన్. ముఖర్జీగారలు కలరు. ఇండియన్ ఏజంటు జనరల్, నేషనల్ రిసర్చ్ కౌన్సిలు, ప్లేస్‌మెంటు మొదలు అన్నవ్యాపార నీతి నేపథ్యములో 8 వారములపాటు పర్యటనము గావించెదరు.

ప్రతి సంవత్సరము పారిశ్రామిక దేశములకు 500 మంది భారత విద్యార్థులను పంపుటకు రాబోవు ఆదాయవ్యయపట్టికలో ఇండియా ప్రభుత్వమువారు జోప్పుటయే సంకల్పించుచుండెరని ప్రతి గంలు చెప్పిరి. ఈ 500 మందిలో సగము అమెరికాకు పంపుదరు. వీరిలో కొందరు పరిశోధనము చేయుటకు నిమిత్తము, కొందరు పారిశ్రామిక సంస్థలలో శిక్షణ పొందుటకు కలుగజేసినయెడల ఈ పరిశీలనము సుకరమగును. ఈ నాయకులను విడుదలచేసిన యెడల, ప్రతిష్టంభనా పరిష్కారమును తాను వాంఛించుచున్నట్లు బ్రిటను చెప్పుచున్న మాటలు సద్భావపూర్వకములే అను విషయము స్పష్టమగును. ప్రతిష్టంభనము పరిష్కారమైన యెడల కేవలము యుద్ధనిర్వహణమునందుమాత్రమే గాక, స్థిరమగు శాంతిస్థాపనమునందుగూడ మిత్రదేశములకు ప్రత్యక్షలాభము కలుగును. కనుక, భారతదేశ నాయకులను ఇంటనే విడుదల చేయవలెనని మేము గావించుచున్న ఈ విజ్ఞప్తిని మీ ప్రభుత్వమువారికి పంపవలెనని కోరుచున్నాము.

(ఒ. ప్ర. వి)

అమెరికన్‌ల విజ్ఞప్తి

1 వ పేజీ తరువాయి

నిర్బంధవిధానమును, అన్యాయమును సాగనిచ్చినంతవరకు ప్రపంచమునందలి ప్రతి చోట ఉపద్రవము వాటిల్లు నవకాశము కలదు.

ఇటీవల గాంధీజీ ఆరోగ్యకారణము లకుగాను చెరసాలనుండి విడదల చేయబడెను. విడుదలయైనమీదట, భారత రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కారముపై దృష్టి యుంచి ఆయన అనేక ముఖ్య సూచనలు గావించియుండెను. ఈ సూచనలను సాధ్యమైనంత సమగ్రముగా పరిశీలించుటకుగాంతి ప్రధానముగా కన్పట్టుచున్నది. ఇప్పుడు చెరసాలలలో నున్న నాయకులతోను, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులతోను సంప్రదించు నవకాశము గాంధి మహాత్ముడికి కలుగజేసినయెడల ఈ పరిశీలనము సుకరమగును. ఈ నాయకులను విడుదలచేసిన యెడల, ప్రతిష్టంభనా పరిష్కారమును తాను వాంఛించుచున్నట్లు బ్రిటను చెప్పుచున్న మాటలు సద్భావపూర్వకములే అను విషయము స్పష్టమగును. ప్రతిష్టంభనము పరిష్కారమైన యెడల కేవలము యుద్ధనిర్వహణమునందుమాత్రమే గాక, స్థిరమగు శాంతిస్థాపనమునందుగూడ మిత్రదేశములకు ప్రత్యక్షలాభము కలుగును. కనుక, భారతదేశ నాయకులను ఇంటనే విడుదల చేయవలెనని మేము గావించుచున్న ఈ విజ్ఞప్తిని మీ ప్రభుత్వమువారికి పంపవలెనని కోరుచున్నాము.

(ఒ. ప్ర. వి)

మహాత్ముని ఢిల్లీ ప్రయాణం

ఫిబ్రవరిలో జరుగును

వార్ధా, డిసెంబరు 11: కస్తూరిబాయి స్మారకనిధి కార్యకర్తల సమావేశం ఢిల్లీలో ఫిబ్రవరి నెలలోనే జరుగును. ఈ సమావేశానికి అధ్యక్షులు మహాత్మా గాంధీ మహాత్ముడు ఢిల్లీకి వస్తున్నారని తెలియుచున్నది ఆ సమయంలో భారత రాజకీయ పరిస్థితుల విషయమై తన అభిప్రాయములను మహాత్ముడు సమ్రాట్ కమిటీవారికి తెలిపెదరని ఊహింపబడుచున్నది.

జాతీయవీర బజాజుగారి ఆహ్వానంపై గాంధీమహాత్ముడు నేటిదినం గోపురకిళ్ళి అచ్చట జమునాలాల్ బజాజుగారి సమాధిని దర్శించారి. మహాత్ముడు రేపటిదినం ప్రిన్సాలు అగర్వాలగారి కుటీరానికి తన బస మార్చుకొని కొన్నిరోజులు అచ్చట విశ్రాంతి గైకొనదరని తెలియుచున్నది

భారతమహిళలకు ఉద్బోధ

బొంబాయి, డిసెంబరు 12: కస్తూరిబాయి స్మారకనిధివారు సాగింపు పూనుకొనిన నిర్మాణ కార్యక్రమమునందు భారతస్త్రీలందరు ఉత్సాహముతో ముందుకువచ్చి పనిచేయవలయునని ఉద్బోధిస్తు గాంధి మహాత్ముడు నేటిదినం ఒక ప్రకటన గావించిరి. ఈ విధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన తలచిన స్త్రీలు బొంబాయిలోనున్న నిధి ఆగస్టైజింగు కార్యదర్శి శ్రీమతి మృదుల సరభాయిగారితో ఉత్తరప్రత్యుత్తరములు జరపవలెను. ఈమె దీరునామా కస్తూరిబాయి గాంధి మెమోరియలు ట్రస్టుభవనం ఆఫీసు నిధి యూహవుస్ బాలర్డు ఎస్టేట్ బొంబాయి

మహాత్మునకు మరొకకార్యదర్శి

సేవాగ్రామంలో మహాత్మునకు సంబంధించిన కార్యములు అధికంగా వుండుటచే మహాత్ముని కార్యదర్శి ప్యారేలాల్‌గారికి సహాయపడ నవసరి పరీక్షగారు మరొక కార్యదర్శిగ మహాత్మునిచే నియమింపబడినట్లు తెలియుచున్నది వీరు జనవరినుండి ఈ పనిలో ప్రవేశించెదరు. పరీక్షగారు దీర్ఘకాలం మహాత్ముని ఆశ్రమంలో శిక్షణపొంది మహాత్ముడు సాగించిన అన్ని ఉద్యమాలలో కారాగృహమునకు వెళ్లి వచ్చిరి. విద్యావిషయములందు వీరు గొప్ప సేవచేసియున్నారు. ఇటీవలనే వీరు కారాగృహమునుండి విడుదలయైవచ్చిరి.

యుద్ధానంతరం

ఇతిహాసము స్కీములు

మదరాసు, డిసెంబరు 12: యుద్ధానంతర ఇతిహాసము ఉపసంఘంవారు 6 వ తేదీ టి. ఆస్టిన్‌గారి అధ్యక్షతన సమావేశమయి యీదినవ స

రాష్ట్ర వార్తలు

రాజమండ్రి అగ్ని ప్రమాదం

డిసెంబరు 8 వ తేదీన రాత్రి పిన్నం గట్టువీధిలో ఒక పెంకుటిల్లు కప్పు అంటుకొన్నది శ్రీ కంగుల భాగవతశర్మ గారు మంటలలోకి చొచ్చుకుపోయి ఇంట్లో ఉన్న ఒక జబ్బుమనిషిని బయటకి తీసుకొని వచ్చారు. ఇంతలో ఫయరు పార్టీవారు వచ్చి నిప్పును చల్లార్చి వేశారు

చేనేతవస్త్ర వ్యాపారం

చీరాల, డిసెంబరు 9: చేనేత వస్త్రాలకు మిలుకవస్త్ర వ్యాపారులు అమ్మడము చేత చేనేతవస్త్ర వ్యాపారము చేసేవారికి చాలా దెబ్బతగులుతూ ఉంది. కాబట్టి చేనేత వస్త్రాలకు మిల్లుగుడ్డల వ్యాపారము వారు అమ్మకుండా చేయించవలసిందని ద్వారపూడి చేనేతవస్త్ర వర్తకుల సంఘంవారు శ్రీ గంధి రాఘవయ్యగారి అగ్యకుతను సమావేశములయి తీర్మానించి మద్రాసు రాష్ట్రీయ టెక్స్టయిల్ కమిటీకి తెలియజేశారు.

సాయి బాబా

చీరాల పేరాల సాయిబాబా భక్తులు ఈనెల 25 వ తేదీనుంచీ ఉత్సవాలు చేయడానికి పూనుకొని ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు.

చీరాలలో స్వల్పదాయ సంగ్రహ ప్రణాళికనుసరించి ఒంగోలు సబ్ కలెక్టరు ఆర్. సి. జోషిగారు ఉపన్యసించారు.

గంజాంకు బియ్యం ఎగుమతి లేదు

బరంపురం, డిశెంబరు 8: నిన్న సాయంకాలం గంజాం కలెక్టరు మేక్డొనాల్డుగారు ప్రతినెలా జరిగే పత్రికావరణకల సభ జరిపినారు.

ధాన్యం, బియ్యం విషయంలో యీ సంవత్సరం గంజాంనుండి పైకి ఎగుమతు అయినవని యక్కడికి దిగుమతి అయినవని యీ జిల్లా స్వతంత్రపోషకంగా పరిగణించారని చెప్పారు.

పంచదార పరిశ్రమ విషయంలో, ఏమీ తగ్గుదలకు అవకరంలేదనీ, బరంపురం పట్టణానికి యిదివరకు కంటె ఎక్కువ యిస్తారనీ చెప్పినారు. ఉల్లిపాయలు మదరాసు రాజధాని కోసం బత్తాయిజిల్లానుండి రావలసి ఉన్నట్లు ఎం. ఎస్. నారాయణ అండ్ కో వారు దిగుమతి చేయుటకు సిద్ధముగా నున్నారని చెప్పినారు.



If you are fat, you are a failure in life, socially, physiologically and also matrimonially. A fat body may be an object of laughter, but a centre of attraction never. 'MOTAPA' course is a sure and harmless remedy for elimination of ugly looking fat and brings you health, happiness and sunshine. 60 pills for 20 days Rs. 4/6 post extra.

AGNIWESH & Co. Manufacturing Pharmacists.
Chuni Mandi LAHORE.

ఇటలీ కొత్తమంత్రివర్గం

నాలుగు పార్టీల కలయిక

రోమ్, డిసెంబరు 10: రోమ్ నగరాన్ని స్వాధీనపరచిన ప్రభుత్వాన్ని మిత్రరాజ్యాలవారు అంగీకరించారు. డెమొక్రాటిక్ నాయకుడు సీనర్ గస్పారీ విదేశాంగమంత్రి. బోన్సియాట్టి ఉపప్రధాని. ఈయన కమ్యూనిస్టు. మంత్రివర్గంలో లిబరల్ పక్షంవారు 5 గురు, 4 గురు కమ్యూనిస్టులు, 3 గురు క్రిస్టియన్ డెమొక్రాట్లు, 3 గురు లేబరు డెమొక్రాట్లు ఉన్నారు. ఈ నాలుగు పార్టీలవారు రోమ్ విముక్తిని యీ ఉదయం సమావేశమై మంత్రివర్గం భర్తీచేసే విషయం ఆలోచించారు.

మదనపల్లిలో మూడో హైస్కూల్

మదనపల్లి డిసెంబరు 8: మదనపల్లిలో యిప్పుడువుండే ఫియుపాషికల్ హైస్కూలు, బోర్డు హైస్కూళ్లలో సీట్లు దొరకక అనేకమంది విద్యార్థులు ఇబ్బందిపడుతున్నారనీ, అందుకుగాను ప్రస్తుతం వున్న హోప్ హైయ్యర్ ఎలిమెంటరీ స్కూలును (ఒక ప్రక్కను హైస్కూలుగా ఉండినది) మరల హైస్కూలుగా మార్చవచ్చుననీ, హోప్ హాల్లో శ్రీ కె. హెచ్. హాడీగారి అగ్యకుతక్రింద జరిగిన బహిరంగసభలో శ్రీ కె. సుబ్బయ్య, ఆర్. వెంకటప్ప, హాడీగార్లు ఉపన్యసిస్తూ తెలియజేశారు. ఈ విషయములో అమెరికన్ ఆగ్యాట్ మిషన్ విద్యాసంస్థగారికవద్దకు రాయబారం పంపి వారిని మూడవ హైస్కూలు స్థాపించునట్లుగా నచ్చజెప్పవలెనని ఈ బృందం రాయబారవర్గాన్ని యెన్నుకున్నారు.

శ్రీ కె. హెచ్. హాడీ, కె. సుబ్బయ్య, మాకం పెద్దరంగయ్యశెట్టి, బి. సుబ్బయ్య నాయుడు, అబ్దుల్ గనీ సాహెబ్, ఆర్. వెంకటప్ప, పి. సుబ్బారెడ్డిగార్లు.

నిమ్నజాతులసభ

ఏలూరు తాలూకా మసీదుపాడులో నిమ్నజాతుల యువజనసభ డిసెంబరు 8 వ తేదీన జరిగింది. 500 మందిదాకా వృద్ధులూ స్త్రీలూ యువకులూ వచ్చారు. ఏలూరు ఏసురత్నంగారు అగ్యకుతవహించారు. నిమ్నజాతి యువజన సంఘాన్ని స్థాపించారు.

కృతిప్రహణోత్సవం

కావ్యూరు, డిసెంబరు 9:

కావ్యూరు హెల్త్ ఇన్స్పెక్టరు శ్రీ పాలకొడేటి రామలింగేశ్వరరావుగారి కుమారుని అన్నప్రాశన సందర్భములో శ్రీ శ్రీ పాద కృష్ణమూర్తిశాస్త్రులుగారు రామకృష్ణ పరమహంస జీవితము అనే గ్రంథము కృతి యిచ్చినారు. ఈ సందర్భములోనే శ్రీ ఖండవల్లి భానుమూర్తి భాగవతార్గారు హరిభక్తి అనే హరికథను చెప్పి శ్రోతలను మెప్పించినారు. వారికి "హరికథాసుధాకర" అనే బిరుదు సభవారి తరఫున శ్రీ కృష్ణమూర్తిశాస్త్రులవారు ఇచ్చారు.

అతి వినోదకరమైన చిత్రము

డిల్-కి-బాత్

(హిందీ)

ఇపుడు ప్రతిరోజు

వెల్లింగ్టన్

మద్రాసు

నందు క్రిక్కిరిసిన ప్రేక్షకులకు ప్రదర్శింపబడుచున్నది.

శ్రీ రామబాణం అస్తమాక్యూర్

ముప్పైపూటలనుండో సంవత్సరములకొలదిగావున్న తమయరోగములైనను, సీతల, వర్షా, మంచు, యెండకాలములోవచ్చే శ్వాస, దగ్గు, ముక్కులో నీరస సంబంధంగావచ్చే యే రుగ్మతలయినను — ఎలుక, సుంగిస, పందికొక్కు మొదలైనవాటి విషములవల్ల వచ్చే అన్నివిధములైన శ్వాసవ్యాధులను, క్షీణతను, కాళ్ళవాపులను, యిటి ఘాటి మూలకు యేవిధమైన గుణమీయని వచ్చే అన్నివిధములైన శ్వాసరోగములను పూర్తిగా కుదుర్చుటకు మందు మొదలు కృష్ణపర్యంతరకు—యేర్పాటైన పర్యాయలేకుండా నేని పూర్తిగైనప్పుడు మనధింపవచ్చును. పదిమాటల మందు రూ. 5-0-0

ఆర్. ఎం. ఏ. ముత్తు అండ్ కో,
నెం. 8, దక్షిణ మాసిడిగి, మధురై. (S. I. R)
జాబులు ఇంగ్లీషులోగాని, అరవములోగాని వ్రాయుము.

చైనాలో విషమ పరిస్థితి

హునాన్, క్వాంగ్సీలో కోలుకోరానిదెబ్బలు

బొంబాయి, డిసెంబరు 11: "చైనా ఓటమిపై ఓటమి పొందుతోంది. ఇంతకాలంనుంచి జపాన్‌లో జరుగుచున్నయుద్ధం ఇకముందే పరిపాకానికి వస్తుందని అనిపిస్తోంది. పార్లమెంటరంగంలో చైనాలోనిన విజయాలు దాటినటులు అవి ప్రధానమైనవే. అయినప్పటికీ, చైనాయుద్ధాన్నంతనూ దృష్టిలో పెట్టుకొని ఆలోచిస్తే చాలా అప్రధానమైనవిగా అగుపిస్తాయి."

చైనా యుద్ధపరిస్థితి గురించిన పైచుక్కలు, పశ్చిమచైనాలో అ. ప్రెయుద్ధానికి లేఖరిగా పనిచేస్తున్న ఎం. ఎం నెమోర్కార్ వ్రాసినవి.

వాళ్లకు కనక తగుమర్యాదలూ, కనుసాధన సామగ్రి ఉంటే, చైనావారు జపానువారిని ఆపలేరుగా ఓడించగలరని సాల్వీక్ రంగ యుద్ధం రుజువు చేసిందంటాడు నెమోర్కార్.

కోలుకోరాని దెబ్బలు

ఈ విజయాలకు ప్రతిగా గత 6 మాసాలలో హ్యూనాన్, క్వాంగ్సీలలో చైనా సేనలు కోలుకోరాని దెబ్బలు తిన్నాయి. క్వైచౌ రాష్ట్ర పరిసరంలో ఈ నాడు కూడా అట్టి దెబ్బలే తింటున్నాయి.

మే 27 న హాంకోనుంచి విస్తృతంగా ప్రారంభించినది లగాయతు ఇప్పటివరకూ జపాన్‌వారు 1000 మైళ్లు ముందుకు కూగారు. చైనాసేనలు కిందటివారంలో, 2 రోజులలో 40 మైళ్లు వెనక్కు నడిచారు. ఈ పరిస్థితి చైనాతంతటా భయభ్రాంతుకు కారణమైంది.

చైనా రెండు చెక్కలైంది

క్వైలిన్, లిచో, నానింగ్‌లు జపాన్‌వారికి వశమవడంతో చైనా రెండుచెక్కలైంది. మంచూరియానుంచి సింగపూర్‌వరకూ, 4000 మైళ్లు వ్యాపించివున్న సరఫరామార్గం జపాన్‌వారికి చిక్కింది. వారి ప్రధానసైన్యాలు పైప్రదేశాల నలువుపున్నాయి.

పిటిలో ఒకటి, హాంకో-క్వైలిన్ రైలుమార్గం వెంబడే నడుస్తున్నది. రెండవది కాంటన్‌నుంచి పెట్టినదైనా పుకు పోతోంది. మూడవది లూచౌ ద్వీపకల్పంనుంచి బాగా ఉత్తరానికి ఉరుకుతోంది. ఈ సైన్యాలలో మంచి సమర్థమైన అశ్వికదళాలుకూడా ఉన్నాయి.

హాంకో-కాంటన్ రైలుమార్గం కొంతభాగం చైనావారివశంలో వుండగా, అక్కడవున్న చైనాసేనను జపానువారు ఇరుకునపెట్టి కొన్ని చిన్న చిన్న చైనానికాశ్రయాలను ఎదురూ కొరగాకుండా చేశారు.

తూర్పు చైనాలోని ముఖ్యమైన చైనా నికాశ్రయాలను 14-వ చైనాసైన్యానికి దక్కకుండా చేశారు. పైగా ఆదేశాన్ని బాగా లోపలికి తరిమివేశారు.

ఉత్తరంనుంచి దక్షిణానికి ఉన్న పరిధిమార్గం పూర్తిగా లోబడినంతోనూ, కొత్తగా లోబడిన ప్రదేశానికి పదమటగా ఉన్న ఒక చెక్కను వశపర్చుకోవడంతోనూ జపానువారి ఉద్దేశం నెరవేరుతుందేమోనని అనుకున్నారు.

కాని, వారి యుద్ధతంత్రం చాలా మేరకు సంబంధించి ఉండుటంచేత జపాన్ బట్టి తెలుస్తోంది.

క్వైయాంగ్‌పైకి దూకుడు

క్వైచౌ రాష్ట్ర ముఖ్యపట్నమైన క్వైయాంగ్‌పైకి పెద్దసైన్యం పోతోంది. విశాలదేశం పూర్తిగా ఆసైన్యం వేగంగా ముందుకుపోతోంది. తాజాగా వచ్చిన వార్తలను బట్టి జపానువారు టుపాన్ శిఖరాలలో ప్రవేశించినట్లు తెలుస్తోంది. టుపాన్ క్వైయాంగ్‌కు, రోడ్డుమీదుగా, 120 మైళ్లు ఉంది.

క్వైయాంగ్ కనక జపాన్‌వారికి వశమయేటట్లయితే, చుకింగ్‌కు ప్రమాదం అధికమౌతుంది. క్వైయాంగ్‌నూ చుకింగ్‌నూ 280 మైళ్లయోజనం. అటు అగ్నేయాన 420 మైళ్లదూరంలో కున్మింగ్ ఉంది. అది అత్యంత ప్రధానమైన సరఫరా కేంద్రం అనాక్రమిత చైనాలోని ఈ రెండు ప్రధాన నగరాలను, ఒకదానితో ఒకదాన్ని, కలుపుతున్న రస్తా జపాన్‌వారి హస్తగతం అవుతుందన్నమాట.

క్వైచౌలో పరిస్థితి

ఇదిట్లా ఉండగా, క్వైచౌలోని రస్తాలు రక్షణార్థులతో కిక్కిరిసి ఉంటున్నాయి. ఎవరి బుట్టారట్టా వాళ్లు బుజాన వేసుకుని యెక్కడైనా శాస్త్ర రక్షణ దొరకక పోతుందా అని కదలిపోతున్నారు. వీరి సంఖ్య 25,000 అనీ, అరస్తా పొడవు 5 మైళ్లనీ, వాటిలో ఇక్కా కర్లయినా తెరవని ముస్గరు కళేబరులు కనిపించాయనీ ఒక అమెరికన్ ఉద్యోగి అన్నాడు. ఆ పనికందులలో ఇద్దరు చచ్చిపోగా వాళ్లను గోర్లుపక్క పదిలపరిచారట. మూడోబిడ్డ నుట్లు తేలవేస్తూందట.

పుండుపై కారం...

ఇట్టి దుస్థితికితోడు క్వైచౌలోని బ్రిటిషు, అమెరికన్ జాతీయులు బయటికి వచ్చివేయాలని ఒక ఉత్తరువు యంత్రాన్, జనవరిలోనూ అమెరికనుకూడా అక్కడినుంచి వెళిపోవాలని చుంకింగ్‌లోని అమెరికన్ రాయబారి ఉత్తరువుచేశాడు

దీని అంతటికీ మూలం?

ఇట్లాంటి దుస్థితి ఏర్పడడానికి మూలం ఏమిటి?

'భవితవ్య' పత్రికపై ధరావస్తుకు నోటీసు

హైకోర్టువారు రద్దుచేయుట

నాగపూరు, డిశెంబరు 11:

నాగపూరులో పి. వై. దేశపాండ్యగారి సంపాదకత్వమున ప్రకటింపబడు 'భవితవ్య' అనుమరాతివారపత్రికపై నెల్లూరు పాయులు. ధరావస్తు నెల్లించవలెనని రాష్ట్రీయ ప్రభుత్వంవారు నోటీసు ఇచ్చియుండిరి. 'ఆగస్టు విప్లవపుణ్యపాత్రులు' అను శీర్షికను ఈ పత్రికలో ప్రకటింపబడిన వ్యాసాన్ని ఆధారంగ గైకొని ఈ నోటీసు ఇవ్వబడెను.

పత్రికా సంపాదకుడు హైకోర్టువారికి పెటిషను పెట్టుకొనగ నేటిదినము కోర్టువారు ప్రభుత్వపుటుత్తరువును రద్దుచేయుచు తీర్పు ఇచ్చిరి.

కేవలం ప్రజలు తిరుగుబాటుధర్మిన సందర్భంలో మాత్రమే విప్లవమనే పదం ఉపయోగింపబడుటకు లేదనియు, మనోభావాల పరివర్తనంకూడ విప్లవంగ వ్యవహరింపబడుచున్నదను అభిప్రాయం తెలుపుచు, పత్రిక ప్రకటించిన వ్యాసాన్ని ఈ దృష్టితో పరిశీలించిన దానియందు ఆక్షేపింపతగిన భావాలు కనుపడవనియు న్యాయమూర్తులు తమ తీర్పులో అభిప్రాయం తెలిపిరి.

సిపాయికిశిక్ష

మదరాసు, డిశెంబరు 11: కాట్పాళ్ళి స్టేషనువద్ద రైలులోనికి ప్రయాణీకులను యెక్కనివ్వకుండా అడ్డుపెట్టి, టికెట్టు కలెక్టరు బుద్ధిచెప్పగా అతన్ని కొట్టిగాయపరచినందుకు, పి. కె. ఇబ్రహీం అను శిపాయికి మిలటరీ కోర్టువారు 6 నెలలు కఠినశిక్ష విధించిరి.

చైనాకంగా బలహీనమైన చైనా ఏడుసుదీర్ఘసంవత్సరాలు అప్రతిమానంగా పోరాడింది. చైనాలో సారవంతమైన భూమి, జనాభా జాస్తీగా గల ప్రదేశాలు చేజారిపోయాయి. విపరీతమైన రక్తబిందువుల చైనాను అత్యంత బలహీనపరిచింది. అంతూ దరీ కనబడని క్రమంలో చైనా [illegible] లిసిపోయింది. ఇదే ఈ దుస్థితికి మూలం.

ఇతర కారణాలు లేకనడానికి కూడా వీలులేదు. వాటిలో కమ్యూనిస్టులకు సంబంధించిన రాజకీయపు చిక్కులు ముఖ్యమైనవి. కేంద్ర ప్రభుత్వానికి కమ్యూనిస్టులకూ గల విభేదాలు చైనా బలానికి చీడపురుగులు పట్టాయని చెప్పరచ్చు. ఇదే, ఈ జబ్బు ఇటీవల కనపడినంత తీవ్రమైనది కాదు. సఖ్యతగా ఉన్న రోజులలో కూడా చైనా అపజయాలు పొందినదే కూడా. ఈ రెండు తెగల మధ్య మళ్లీ సఖ్యత కుదిరితే, ఈ పరిస్థితి మారుతుందా అని సమస్య.

చైనాలో జపాను బలం

జపాను 20 లక్షల, సుశిక్షితులైన, సైనికుల్ని చైనాలో ఉంచింది. చైనాలోని సేనలన్నీ ఒక్క నాయకుని ఆధిపత్యాన పని చేయవలసిన అవసరాన్ని ఈ సంగతి చాటుతుంది. రెండు తెగలకూ రాజీ ఏర్పడితే యుద్ధరంగంలో ఉత్సాహం అధికమౌతుంది.

సఖ్యత కుదిరే సూచనలు

ఈ సఖ్యత కుదిరే సూచనలు బహుళంగా కనపడుతున్నాయి. కమ్యూనిస్టు నాయకులలో ముఖ్యుడైన చోఎన్‌లై ఈ మధ్య రాజధానిలో కొన్నాళ్లున్నాడు. చాంగ్‌కై షేకు రాజీ సూచనలను జేబులో పెట్టుకుని ఆయన వెళ్ళినట్లు వార్త వెలువడింది.

సైనికపరిస్థితిలో మార్పురాదా?

చైనా సైనికపరిస్థితి మార్పుడానికి జరుగుతున్న కృషి ఫలిస్తుందని చాంగ్‌కైషేకుకు సలహాదారుడైన జనరల్ విడిమీర్ అన్నాడు. ఆ కృషి ఎట్లా జరుగుతోందో అతడు వివరించలేదు.

కాని, చేతిలోఉన్న సైనికులను ఉపయోగించుకొనే విషయమై తాను చేసిన సూచనను చాంగ్‌కైషేకు అంగీకరించాడనీ, ఆ విధానం అమలుజరుగుతున్నదనీ కొన్నిరోజులక్రితం విడిమీరే చెప్పడం జరిగింది. కొత్త యుద్ధమంత్రి జనరల్ షెన్ చెంగ్‌తో తన సమావేశాలు చాలా సంతృప్తికరంగా సాగినట్లు విడిమీర్ తెలిపాడు.

కాని, పరిస్థితిలో మార్పురావడానికి ఇంకా కొంతకాలం పట్టుతుందన్న విషయాన్ని మాత్రం కాదనలేం.

ఏతే, ఈలోగా క్వైచౌకు సంభవిస్తున్న ప్రమాదం విషయంలో చైనా, తన స్వంతపైకులపైనే ఆధారపడుతుంది. వారికి తర్ఫీదును లేకపోవచ్చు. సాధన సామగ్రి లేకపోవచ్చు. కాని శక్తులలో, పౌరుషం ఉన్నాయిగదా.

మదరాసు రేడియో

డిసెంబరు 14 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 టి. ఆర్. పాపా (వీణ) మ॥1-0 సా॥ 5.30 వి. సుబ్బులక్ష్మి. మ॥2.30 యస్. నరసింహులు, సా॥ 6-50; రా॥ 10.0 యస్. రాజారావు (వీణ) సా॥ 7-15; రా॥ 8-15 యస్. పి. సుబ్బరాం. రా॥ 8.0 మూగ పిల్లి బాలుడు (తెలుగుదాటిక) 8-45 సంగీతంలో సాహిత్య ప్రాధాన్యం.

మదరాసు 2. (60 98 మీటర్లు) ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 6-50 పీకాంతనేవ వెంకట పార్వతీశ్వర కవుల రచననుంచి - 7-0 శత్రుప్రవార పరిశీలన - శ్రీ యస్. జగన్నాథాచే తెలుగు ప్రసంగం. 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 ఆర్. వి. సుబ్రహ్మణ్యన్(వీణ) సా॥ 6-0 పి. రంగస్వామిపిళ్లై. 8-15 టి. యస్. భగవతి. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, డిసెంబరు 12:

వేరుసెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిర్దంగులు) క్రొత్తరకం మెషినవస్త్ర రిలాఆపిసువెం 64-8-0 65-4-0 వేరుసెనగ మానె (ఇంగ్లీషు కాండి 500 పౌను గలది) 1 కి చెక్కు రకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ పేల్సు టాక్సు తోపహ 170-0-0 పెంకాయమానె 38 పౌను గల డబ్బా 1 కి 20-8-9 కొబ్బరి కాయలు (పిలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0 : రెండోరకం కొరడాచేరి 95-0-0, 105-0-0 : ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగలది 11 వ రకం 170-0-0 చక్కెర: కాన్పూరు 51-0-9 52-0-9

బంగారు, వెండి: నవరసు 1 కి (చిల్లరధర) 46-0-0 పెట్టాలుబంగారు తులం 65-12-0 వీసువెండి తులము 100 కి (రెడి) 124-8-0 కులం వెండి 1 కి 1-4-6.

పేల్సుటాక్సు, ప్రత్యేకం

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, డిసెంబరు 11:

న్యూయార్కు దూది: డిశెంబరు 21.74 / 21.74 జనవరి 21.72 / 21.72 మార్చి 21.87 / 21.87 మే 21.77 / 21.77 జూలై 21.51 / 21.51 అక్టోబరు 20.71 / 20.71 డిసెంబరు 20.55 / 20.59 జనవరి 20.49 / 20.49 మార్చి 20.47 / 20.51.

మిడ్లింగ్ హోజరు		22.28
డిసెంబరు	(గరిష్టధర)	21.78
	(కనిష్టధర)	21.71

మార్చి వాయిదా ధరలు

నేటిప్రారంభం వెం	21.84
నిన్న ..	21.83
నేటి ముగింపు వెం	21.87
నిన్న ..	21.84

డిసెంబరు 12: బొంబాయి ధరలు:

	నిన్నసాయంత్రం	నేటిమధ్యాహ్నం
జరిలా దూది మార్చి	438-0	438-8
.. మే	445-12	446-12
వెండి హాజరు	123-8	124-12
.. నెలిక్కొంటుబడువాడా	123-4	123-8
బంగారు హాజరు	65-15	65-12
.. నెలిక్కొంటుబడువాడా	65-2	65 8
నవరసు	45-4	46-0



దుస్తుల మన్నికయు మట్టు గట్టిమీద ఆధారపడి వుంటుంది. దాగుగ కట్టిన దుస్తుల బట్ట చెడిపోవచ్చును గాని, మట్టు చెక్కుచెదరదు.

మంచి దర్జీ పనివాండ్రు జపాన్ మట్టు, అల్లిక దారములనే కోరతారు. ఎందుకనగా, 60 సంవత్సరములు అనుభవముగల మిల్లులో తయారైన వీటి కున్న గట్టితనము, సమర్థము మరి ఏ ఇతర దారములకు వుండదని వారెరుగుదురు.

రకం మార్కు చూచి కొనండి

షిటావ్ దారములు

ఆరుపురి కుట్టు - అఖిక

వీటిని తయారు చేయువారు:
షిటావ్ చెకస్టస్పిన్నింగ్ & వీవింగ్ కంపెనీ, లిమిటెడ్, బైకుల్లా, బొంబాయి. 8.

KM. 46

కొద్ది ప్రతులు ప్రింటుకాబడినవి. త్వరపడండి.

— అనుభవ —

హోమోపతి పశువైద్యచింతామణి

గ్రంథకర్త: డాక్టరు బి. యల్. నారాయణరావు. ఆంధ్రభాషలో వెలువడిన ప్రథమ పశువైద్యగ్రంథము. ఇందు హోమోపతి చికిత్సలేగాక ఆయుర్వేద, అల్లోపతి చికిత్సలును తెలుపబడినవి. ఇయ్యది హోమోపతి మెడికల్ కాలేజీవారి పాఠ్యగ్రంథము. దీనివెల రు 4-0-0 లు. హోమోపతి మెడికల్ హాల్,
చోడవరం, S.O. కొత్తాడకోటపాడుపోస్టు, విశాఖపట్నంజిల్లా.

ధనవంతులు మొదలు బీదలు వరకు
మా పౌన్‌మార్కు
పారిస్ వజ్రములనే
హెచ్చుగా కోరుచున్నారు!!!
T.S.తంగవేలుపిళ్లై & G.K.సుందరరాజన్
షరాపు వ్యాపారము:
పెద్ద బజారు: తిరుచినాపల్లి:

దాదా అండ్ కో., పి. టి. మద్రాసు.

రేపు మీ భాగ్యము కావచ్చు



ఒక భవనం అగ్నివలన ధ్వంసం అయినప్పుడు గాని, వ్యాపార సరుకులు రగలబడినప్పుడు గాని, యావజ్జీవమూ మీరు కూడబెట్టుకున్న సొమ్ము, లేదా మీ వ్యాపారము, సమూలంగా నాశనం కావచ్చు. ఒక అగ్ని పాలసీ ఇటువంటి ఆకస్మిక దారిద్ర్యప్రాప్తినుండి రక్షించుతుంది. ఈ అపాయానికి గురికావలిసిన అవసరం లేదు. మా సలహా సహకారాలు పొందండి.

ఈ బాధ్యత 'ఫ్రీ ఇండియా'కు వదలి పెట్టండి

చెల్లించిన క్లెయిములు
రూ. 29,00,000

కేవలము సూక్ష్మ పరిశీలనము, నిర్వాహక శక్తిసామర్థ్యమే కాక రన పాలసీదారులకు సులభ షరతులతో కూడిన సత్కారము, క్లెయిములు సత్వరము చెల్లించి చేయు సేవ, బాధ్యతలను మించి మొత్తం రూ. 45,00,000 దాకా మిగులుఆస్తుల రూపరంగా నుండు రక్షణ, ఇత్యాదులు, 'ఫ్రీ ఇండియా' స్థాపించిన లొమ్మిది సంవత్సరములలో, అత్యంతాభివృద్ధిలోకి రాగలగుటకు కారణములు.

చైర్మన్: సర్ పదంపత్ సింఘానియా, కె.టి.
మేనేజింగ్ డైరెక్టరు: ఎస్. కె. ధారవాలు, ఎమ్. సి. ఐ.

జీవితంలో అగ్నిమోటారు నావికామొదలైనవి

బ్రాంచి ఆఫీసు: 11, లింగిచెట్టి వీధి, బి. టి. మదరాసు.



ఈ అట్టలు ఖరీదులోనూ, నాణ్యములోనూ దిగుమతి అయ్యే మంచి రకము అట్టల కెంత మాత్రమూ తీసిపోవు. కోరిన సైజులలోనూ, మందములోనూ చేయబడి, అందమైన రంగులలో ఇంపుగా తయారైన ఈ అట్టలు పెట్టెలూ, ఫైల్సూ, కవర్లూ, శుభలేఖలూ, ఫోటో మౌంటులు వగైరాలు చేయుటకు ఆదర్శ ప్రాయమైనవి. ఫినిషింగు, ప్యాకింగు, బైండింగు, లేబింగు మొదలైన విషయాలలో ప్రత్యేకతే గాక ఈ అట్టల గట్టితనమూ, నాణ్యతా వుత్తమ తరగతి లెబొరేటరీలో తనిఖీ చేయబడుచున్నది.

జె. కె. గ్లేజుడు బోర్డులు, మిల్లు బోర్డులు, పల్పు బోర్డులు భారత పరిశ్రమలో జె. కె. వారు ఇంకో అడుగు ముందుకు వేసిన దానికి నిదర్శనము.

వివరాలకు వ్రాయండి

స్ట్రా ప్రాడక్ట్సు లిమిటెడ్.
భోపాల్.

జె. కె. నిర్మాణము.

మీ అదృష్టంలో ఏమి వ్రాసివున్నది?

మీరు వచ్చే సంవత్సరములోగా ఘటిల్లే శుభాశుభ సమాచారాలను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే ఒక కార్డుమీద మీయొక్క అడ్రసు, ఎదోక పువ్వుయొక్క పేరూ వ్రాసి పంపండి. అంతే, ఇక మేము జ్యోతిష విద్యాగణితానుసారం మీకు రానున్న పన్నెండు నెలలలో గలిగే లాభ నష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది? రూపాయలు ఎట్లా దొరుకుతవి, ధన వృద్ధి ఎప్పుడు దొరుకుతుంది, నౌకరీలో అభివృద్ధి, సతీపతుల సౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లి యెండ్లి, భూమి లేక ఆస్తివలని సుఖము, ఎవరితోనైనా స్త్రీత్తీ స్నేహము, లేక లాభము, వ్యాపారం, లాటరీ లేక ఏ అజ్ఞాతవకంగానైనా ధనప్రాప్తి మొదలైన విషయాలు మీకార్డు చేరినతేదీ లగాయతూ ఒక సంవత్సరంలో ఫల ఘటిల్లే వాటినీ నిజంగా అనగా మా సక్రమముగా వక్ష ఘటమును వ్రాసి కేవలం ఒక్క రూపాయి పోస్టలు వీ. పీ. ద్వారా పంపుతాము. పోస్టుఖర్చు వేరు. దురదృష్టాన్ని అదృష్టంగా మార్చుకోడానికి ఉపాయం కూడా వ్రాసి పంపుతాము. అందువల్ల వచ్చే కష్టాలను తప్పించుకోవచ్చును. ఒక్కసారి పరీక్షకలనే తెలుస్తుంది మేము జ్యోతిష విద్యలో ఎంతగట్టివాళ్లమైందీనీ! ఇది తప్పని రుజువుచేస్తే ఇచ్చిన కిమ్మతు డబ్బు వాపసుచేస్తాం. 4 (2-91)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P .M.) Jullunder City.

హిందూలా సవరణబిల్లు

మద్రాస్ న్యాయవాదిసంఘం మార్పు

చెన్నపురి, డిసెంబరు 10: హిందూలా సవరణబిల్లుని కరీలీ చేయడానికై సుప్రీం కోర్టు అడ్వొకేట్సు ఎసోసియేషనూ వారు నియమించిన లా హౌస్ కమిటీవారు ఈవిధంగా సిఫార్సులు చేశారు:

హిందూలా సంస్కరణను ఈ కమిటీవారు అహ్వానిస్తున్నారు అయితే ఇట్లాంటి వివాదగ్రస్తమైన విషయాన్ని ఎత్తుకోవటానికి ఇది అదనుగాదని అభిప్రాయ పడుతున్నారు. కేంద్రశాసనసభకు ఇప్పటికప్పుడే పదేళ్లు పైనబడినవి. ప్రజాభిప్రాయానికి ప్రతిబింబమని చెప్పటానికి వీలుకలదు కొన్నిరాష్ట్రాల్లో ప్రజాప్రతినిధిసభలు పనిచెయ్యటంలేదు. అదీగాక హిందువులకు ముస్లింలకు, జెయిన్లకు క్రైస్తవులకు అందరికీ అన్వయించే ఒక చట్టం సాధ్యమైతే సంస్కరణలు అంతవరకూ ఆపియుంచవచ్చు.

హిందూదేశంలో చాలా రాష్ట్రాలలో మితాక్షర సంప్రదాయం అమలులో వుంది. బెంగాలులో దాయభాగ సంప్రదాయం అమలులో వుంది. ఆక్కడైనా కొన్నిప్రాంతాల్లో వల్లి మితాక్షరయే చెలుబడుతోంది. ఈ రెటి బాగోగులు విచారిస్తే దేశము కంతా అమలులో లేక ఒక్కప్రాంతంలోనే అమలులోనేవున్న దాయభాగకన్న అవసరమైన సంస్కరణలు జరిపి సర్వేసర్వత్రా మితాక్షర సాంప్రదాయాన్నే పరిపజేయ్యటమే వుత్తమంగా తోస్తోంది. తండ్రి చేసిన ఋణాలను తనయుడు తీర్చకోవాలనే ధార్మిక బాధ్యతనుతొలగించాలి ఇకరులు మోసపుచ్చటానికే ఇది తోడ్పడుతోంది జాయింటుకుటుంబ మేనేజరు అధికారాలు అస్పష్టంగానన, అశక్తంగానూ వున్నాయి. మేనేజరు అధికారాలేమో సవ్యంగా నిర్వచించాలి.

ఈ సందర్భంలో కొడుకులనూ కూతుళ్లనూ కుటుంబాల్లో సమంగా చూడడం లేదన్న సంగతి మేము మరచి పోలేదు. ఆస్తిని కొడుకులకూ కూతుళ్లకూ సమంగా పంచాలి అనే విషయంలో మా కమిటీలో మాకే తీవ్ర భేదాభిప్రాయాలు కలిగినవి.

మూడవభాగం – మూడవభాగం (1) లోని నిబంధనలు చాలవనీ, ఇప్పుడున్న వాటివల్ల ఇంకా వివాదాలు బయలుదేరవచ్చునని మా అభిప్రాయం. దాయభాగ పద్ధతిని ఒక్కసారి అమలు చెయ్యటంలేదు. కుటుంబంలోని మెంబరు చచ్చిపోతే, అతని ఆస్తిని తత్క్షణే ఆస్తిగానే యెంచి, వారసులకు వచ్చేట్టు చెయ్యాలని. ఇది పూర్తిగా అమలు జరపాలంటే ఒక తరంగూడా దాటుతుంది వీలునామా లేకుండా చనిపోయినవారి ఆస్తుల సందర్భంలో కిల్లు పిఛార్సులతో సామాన్యంగా ఏకీభవిస్తున్నాము. వారసత్వపు పరంపరలో మనమరాలు (కొడుకుయొక్క కూతురు) మొదట రావాలి ఈవారసత్వ సవరణలు అవిభాజ్యపు ఆస్తికి చెందరాదు. హిందూ స్త్రీ ఆస్తివిషయంలో తండ్రివల్లగాని, బంధువులవల్లగాని వచ్చే ఆస్తికి స్త్రీకి సంపూర్ణాధికారం వుండాలి. అయితే భర్తవల్ల సంక్రమించిన ఆస్తి సందర్భంలో సంతతి లేకపోతే ఆస్తి అతనికి రావాలి. ఆ సమయానికి పిల్లలుంటే తన భాగం మటుకే వస్తుంది. ఇది వైదూరు ఆచారం

ఒకే స్త్రీకి పలువురు భర్తలవల్ల పుట్టిన పిల్లలకు ముహమ్మదీయుల ఆచార ప్రకారం సదుపాయ మేమీ లేదు. ఈ లోపాన్ని సవరించాలి మతం మార్చినవాడికి కుటుంబపు ఆస్తి ఏమీ చెందరాదు. ఎవరికైనా మతం మార్చుకోవాలనే ఆసక్తుంటే ఆస్తిత్యాగం తప్పదు. కూతురుకు ఇచ్చే అర్థభాగం చాలు. ఎందుకంటే తండ్రిశక్తిలోవచ్చే అర్థాంశం గాకుండా మొదటివల్లవచ్చే ఆస్తిగూడా వుంటుంది విడిపోయిన కొడుకైతే ఆస్తికి వారసుడు కారాదు. కుటుంబంలోవున్న వాళ్లందరికీ తగి సౌకర్యం ఏర్పరచాలి. భరణం సందర్భంలో సామాన్యంగా చట్టంతో ఏకీభవిస్తున్నాము.

భార్య వ్యభిచారిణి అన్న సంగతి, ఒక వ్యవహారంలో ఋజువైయుండాలన్న నిబంధన తప్పకుండా అనవసరమే ఆస్తి భాగం రాకూడదన్న పుడు ఆమె శీలం సరియైనదో కాదో ఆమెకు న్యాయంగా ఆస్తిలో హక్కువున్నదీ, లేనిదీ న్యాయమూర్తులే జాగ్రత్తగా పరిశీలించ గలరు.

సగోత్ర వివాహాలు

వివాహమూ, విడాకులూ సంబంధించిన నిబంధనలు అసలు చాలా ముఖ్యమైనవి. ఈ సందర్భంలోనే చట్టంలోని నిబంధనలు ఒక విధంగా పూర్వ సంప్రదాయాలకు చాలా విరుద్ధంగా వున్నాయి. శాస్త్రయుతంగా, వివాహాలు ఏ ప్రకారం జరిగిన వివాహాలను మాత్రమే ఒప్పుకోవాలి. కులం వదిలి పెట్టి బయటికిపోయే వారికి స్పెషల్ మ్యారేజి గూర్చి వుండనేవుంది అందుచే మళ్లీ ప్రత్యేక నిబంధనలు ఈ చట్టంలో అవసరంలేదు ఏము తరాలలో వారి వరసల ఇబ్బంది లేకపోతే సగోత్ర వివాహాలను ఆక్షేపణయుండరాదని కమిటీ మెజారిటీ అభిప్రాయం. ఇక వివాహ సంబంధాలు సంగతి పెళ్లివారి పేరూ ఆడపెళ్లివారి ఆచార సంప్రదాయాలను సంధి చేసుకోవచ్చు.

విడాకులు

విడాకులు హిందూలాలో ప్రవేశపెట్టడం ఇదే ప్రథమ ఉత్కృష్టం. ఈవిషయమై మైనారిటీ మెంబర్లు భిన్నాభిప్రాయాలైయున్నారు విడాకులు హిందూ సంప్రదాయానికీ ఆచారానికీ ధర్మశాస్త్రానికీ విరుద్ధమనీ ఇది అసలే కూడదనీ ఒక పక్షంవారన్నారు విడాకులు ఏర్పాటు వుండవచ్చు. అయితే ఒకపక్షానికి విడాకులు సర్వసాధారణమైనవి. నిజంతూర్యాలవలెనే. అని ఇంకోపక్షంవారు పూర్వపక్షం చేశారు. మెజారిటీ అభిప్రాయం ఇదే మొగ్గింది. విడాకుల కొంతలనగూర్చి శ్రీనివాస అయ్యంగారు బ్రాసినట్లు 'సవ్యమైన కారణాలు వుంటే తప్ప వివాహాలకు అతీగతి రిందరాదు నీతి చెడిపోనివ్వరాదు" ఈ అభిప్రాయాన్ని పరపడిగావుంచుకొని మాన్యశ్రీ మతి చాంద్యా, కుదరని కష్టం, ఏడేళ్లు వదిలి పెట్టి వుండటం, వ్యభిచారం, ఇవి విడాకులకు సవ్యమైన హేతువులుగా పరిగణించవచ్చునని కమిటీవారి అభిప్రాయం. ఏడేళ్లు చాలా దూరం-మూడేళ్లే గడువుపెట్టమని మరిదరి కొందరన్నారు సుఖ గ్యాధులు వుంటే గూడా విడాకులు పుచ్చుకోవటానికి సవ్యమైన కారణంగా చేర్చవచ్చు. అయితే పిటిషనర్ల వల్ల అవ్యాధులు సంక్రమించకపోయుండాలనే నిబంధన చాలా కటువుగా వుంది. భర్త బరిరి వుంచుకుంటేగాని, భార్య ఇంకొకరితో పోతూంటే గాని, బహిరంగంగా వ్యభిచారం సాగిస్తూంటేగాని, విడాకులు పుచ్చుకోవచ్చునంటే చాలా చులాగ్గా వదిలేసినట్లుంది. పెళ్లిచేసుకున్నవారు పదికాలాలపాటు సుఖించాలనేగాని, కుటుంబసౌఖ్యం చెడకుండా వుండాలంటేగాని ఇంగ్లీషువారు ఆరు నెలలు చాలి ఆరూల్ ఏమ్ టూ వన్ అంటే-భార్య విడాకులివ్వటానికి భర్త కారణము, వారసరసలలేని వ్యభిచారమూ మొదలైన జారత్వము సవ్యమైన హేతువు. భర్త విడాకులివ్వటానికి భార్యవ్యభిచారం ఒక్కటే చాలు. స్త్రీ పురుషులలో ఈ విభేదం కనిపించటానికి కారణం మగవాడి అనీతి వర్తనాన్ని స్త్రీ జారత్వము సంఘానికి యెక్కువ అపకారమని భావించారు. మన ఇంగ్లీషు ఆచారాన్ని మరిచిపోనక్కరలేదు.

ఏకభార్యాత్వాను సాధారణంగా కమిటీవారు రంగీకరించారు. పిల్లలుంటేనూ, అందులోనూ పుత్రులుంటేనూ హిందువులున్న మనకాలాన్ని బట్టి ఏ సంబంధంలోనైనా ఏడేళ్లదాకా పిలలు పుట్టకపోతేగాని, లేదా పిలలుపుట్టిన పిల్లలుతా చనిపోతేగాని, అటువంటి సందర్భాలలో భార్య అనుమతితోనూ, ఆమె భరణానికి తగిన వసతి కల్పించక మగవాడు రెండో పెళ్లి చేసుకోవచ్చునని కమిటీవారి అభిప్రాయం.

అవకరం వల్లగాని, రోగం వల్లగాని భార్య భర్తకు సంతోషపెట్టలేకపోతే, ఆమె అంగీకరిస్తే సరే, లేదా, ఉభయ పక్షాలను ఆలకించి మీదట కోర్టువారు మతించినమీదట భర్త రెండోపెళ్లి చేసుకోవచ్చు ఇది మగవాడికన్న భార్యకే మేలు. ఈ కారణాలవల్ల భర్త యావజ్జీవం బ్రహ్మచారిగా వుండాలనరాదు వ్యాధులవల్ల విడాకులు ఇస్తే భార్యకు భృతిలేకుండా చెయ్యరాదు ఇంతేగాక మొదట్లో అవకరమూ, రోగమూ లేకపోయినా ఒకరిద్దరు పిల్లలుపుట్టాక ఇవి రావచ్చు. అప్పటికూడా ఇతరత్రా వివాహసౌఖ్యం పొందటానికిముందు విడాకుల కోసం ఉభయులూ ప్రయత్నించటం కోరదగిందికాదు భరణం సమయంలో చేసిన సంబంధనలు ఆమోదిస్తున్నారు. దత్తత విషయంలో గూడా స్వల్పభేదాలతో అంగీకరిస్తున్నారు. ఈ శాసనం అమలులోకి వచ్చిన మీదట వచ్చేదత్తు సందర్భాలలో పాత శాసనం ఉంచటం అనవసరం. మైనర్లూ; గార్డియన్ల విషయాల్లో చిల్లరవిషయాల్లో తప్ప ఎక్కువ మార్పులు లేవు.

నిడదవోలు బాలికాపాఠశాల వార్షికోత్సవం

నిడదవోలు, డిసెంబరు 10: నిన్న మధ్యాహ్నము ఇక్కడి బోర్డు హయ్యరు ఎలిమెంటరీ ఆడపిల్లల స్కూలు 32 వ వార్షికోత్సవము అతివైభవముగా జరిగింది. జిలాబోర్డు ప్రెసిడెంటు శ్రీ గంధి వెంకటరెడ్డిగారు అధ్యక్షత వహించారు. శ్రీ పాతూరి సీతారామయ్యగారు సభారంభము చేశారు. ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ప్లారెన్సుగారు ఈ పాఠశాలను మిడిల్ స్కూలు చేయవలసిందని రిపోర్టులో వ్రాసింది చెప్పారు. ఈ పాఠశాల పాత విద్యార్థిని శ్రీమతి కేసిరాజు వసంతాదేవిగారు పాఠశాలాభివృద్ధి గురించి ప్రశంసించినారు. పాఠశాల బాలికలు భరత నాట్యం చేశారు. "కలిమూ" నాటకం ఆడినారు.

ఈ ప్రదర్శనాలు చేసిన బాలికలకు ఫస్టర్ మామ్మద్ సాహెబ్ గారు, శ్రీ అత్తిలి వెంకటరామయ్యగారు, శ్రీ వి. సుబ్బరాజుగారు, కర్తుల వెంకన్నగారు, జీడిపంట రామస్వామి పరమహంసగారు మొదలగువారు బహూకరించారు.

స్టేటుకౌన్సిలు ఎన్నిక

శ్రీ రుక్మిణీలక్ష్మీపతిగారి ప్రకటన

మదరాసు, డిసెంబరు 11: శ్రీమతి అచంట రుక్మిణమ్మగారూ, తమిళనాడు రాష్ట్ర కాంగ్రెసుసంఘ ఉపాధ్యక్షురాలు స్టేటుకౌన్సిలు ఎన్నికగూర్చి వి ఎస్. భాష్యంచెట్టిగారి ప్రకటనకు జవాబుగా యిట్లు ప్రకటించుచున్నారు:

ఎన్నికగూర్చి ప్రభుత్వంవారు ప్రకటించి నామినేషనుల తేదీ నిర్ణయించి చాల తక్కువ వ్యవధియిచ్చినందున మామూలు ప్రకారం కాంగ్రెసు అభ్యర్థుల నాహ్వానించి ఎంచుటకు వీలు లేకపోయింది. మాకు రాష్ట్ర కాంగ్రెసు సంఘములు సంప్రదించి అపని చేయవలసియుండెను. అయినను మాలో కొందరు కాంగ్రెసు పోటీచేయకుండ విడువరాదని భావించియుంటిమి. ఇంతలో కొందరు కాంగ్రెసు అభ్యర్థులు తమ నామినేషనులను ప్రకటించిరి. ఎన్నికలకు బాధ్యులయినవారం ఆ నలుగురులో ఎవరికొక్కరగ గెలిచే అవకాశాలున్నవని యోచించితిమి. ఉపసంహరించుకోనే గడువుకు ముందురోజునే నల్లూరిని కోటిరెడ్డిగారిని నన్ను చూడగోరితిమి. కూర్మయ్యగారు విరమించుకొనిరని తెలిసెను. మిగిలినవారినికలిసి వారితోడను విచారించి కొంత చర్చ అయినాక భాష్యంచెట్టిగారు తననే కాంగ్రెసుస్థానికపు అభ్యర్థిగ ఎంచాలని లేదా ఎవరిపక్షమువారు పోటీచేయ విడువాలని సూచించిరి. శ్రీనివాసాచారిగారు లాట్ వేయుగోరిరి. ఎన్నికలందు అట్టిపద్ధతి అనుసరించు మామూలు లేదు, న్యాయంకాదనియు, కోటిరెడ్డిగారు నేను అంగీకరించలేకపోతిమి.

ముస్లిం అభ్యర్థులను యోచించి తిరుమలరావుగారే గెలిచే అవకాశాలెక్కువ ఉన్నాయనెంచి వారిని కాంగ్రెసు అభ్యర్థిగ నిర్ణయించితిమి. ముత్తురంగ మొదల్యారు గూడ అందు కంగీకరించిరి. కనుక నేను ఆదికి ముందే నిర్ణయించితినని భాష్యం చెట్టిగారనట న్యాయంకాదు. ముత్తురంగ మొదల్యారుని, బి గోపాలరెడ్డిగారిని సంప్రదించి నిర్ణయించితిమి.

కనుక కాంగ్రెసు ఐక్యత, క్రమశిక్షణ గమనించి భాష్యంచెట్టిగారు విరమించుకొని కాంగ్రెసు అభ్యర్థి విజయానికి పని చేయగోరెదరు.



చాకలివానిచే చింపబడ్డది!

—ఇంకొకటి కొంటే ఎంత అవుతుందో చూడండి

బట్టలకు యిప్పుడున్నధరలతో చాకలివాడు తూట్లుపడేటట్లు బాదటం చూస్తే, డబ్బు అనవసరంగా పాడుచేయటమే. బట్టలు చాలకాలము మన్నునట్లు చూడవలెను. వాటినిగూర్చి తగు జాగ్రత్త తీసుకోవలెను. చాకలివాడు మోటుగా బండకేసి బాదటం యింకా అవసరంలేదు. బట్టలు ఎంత మురికిగానైనా వుండనీ, సన్‌లైటు సబ్బుతో మురికిని బహుసులువుగా పోగొట్టవచ్చును. సన్‌లైటు సబ్బుయొక్క స్వతసిద్ధమైన నురుగు సంగతి మీకు బహుశా తెలిసే వుంటుందిగా! మంచి బలముగల చాకలివాడు కఱ్ఱతోగాని రాతిమీదవేసిగాని బాదటం, వీటి అన్నిటికంటె సన్‌లైటు సబ్బుయొక్క మృదువైన నురుగులో యెక్కువగా మురికిని పోగొట్టే గుణమున్నది. ఈ క్రింద నుదహరించిన సన్‌లైటు "సబ్బు-రక్షణ" అను మార్గమును తెలిసికొని, వెంటనే మీ యింట్లో అమలులో పెట్టండి.

మీ పనివాడికి సన్‌లైటు "సబ్బు-రక్షణ" విధము నేర్పండి



1. గుడ్డలను బాగా తడపండి.
2. తరువాత సబ్బు బట్టకు పట్టించండి. మరీమరికిగా వున్నచోట సన్‌లైటు బాగా పట్టించవలెను.
3. సబ్బు బట్టలకు బాగా అంటనివ్వండి. రాతితేసిగాని కఱ్ఱతోగాని బాదవద్దు. సన్‌లైటుయొక్క స్వతసిద్ధమైన నురుగు మురికినంతటిని వత్తుమునుండి వదల్చును.
4. మురికి అంతయు పోయేటట్లు బట్టలను బాగావుసమండి, బాగా మురికిగావున్న బట్టకు ఇంకొకసారి సబ్బువట్టించుట అవసరము.

సన్‌లైటు సబ్బు బట్టలను కాపాడును

S. 88-160 TL

LEVER BROTHERS (INDIA) LIMITED

బహుమతి పత్రాలు

రెండవసారి చీట్లుతీయుట

సోమవారం, జనవరి 15, 1945

బొంబాయి రీగల్ థియేటర్‌లో ఉ॥ 10 గం॥కు

ఆదాయపుపన్ను లేనటువంటివీ, అయిదు సంవత్సరముల అనంతరము తిరిగి సొమ్ము యివ్వబడునటువంటివీ ఇండియా ప్రభుత్వపు బహుమతీ పత్రాలు 1945 జనవరి 15-వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు బొంబాయి రీగల్ థియేటర్‌లో రెండవసారి చీట్లు తియ్యబడును.

చీట్లు తియ్యడం చూచుటకు ప్రజలు ఉచితముగా రావచ్చును. గెల్పు పొందిన పత్రముల నంబర్లు పత్రికలలో ప్రచురించబడును.

బహుమతి పత్రములు 1944 డిసెంబరు 3-వ తేదీవరకు అన్ని సబ్ ట్రెజరీలలోనూ, 1944 డిసెంబరు 16-వ తేదీవరకు రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాల ఇండియన్ ఆఫీసుల లోనూ, గవర్నమెంటు ట్రెజరీలలోనూ అమ్మబడును. డిసెంబరు 16-వ తేదీన గాని, అంతకు ముందు గాని కొనిన బహుమతీ పత్రములు ఈసారి తియ్యబోవు చీట్లలో కలుపబడును.

బహుమతీ పత్రములు సంవత్సరమునకు రెండుసార్లు 1949 జనవరి 15 వరకు తియ్యబోవు అన్ని పర్యాయముల చీట్లలోనూ కల్పబడును. బహుమతి పొందుటకు అన్ని పర్యాయములున్నూ సమానంగా అవకాశమున్నది. 1949 జనవరి 15-వ తేదీన గాని, తరువాత గాని బహుమతీ పత్రముల సొమ్ము తిరిగి యిచ్చివెయ్యబడును.

డిసెంబరు 16 లోపుగా మీ పత్రములను కొనుడు కొని, ఈ క్రింది బహుమతులలో ఒకటి పొందుడు

రు 100 ల ప్రతి ఒక వరుసకున్ను	1-వ బహుమానం రు 50,000. రు 20,000 చొప్పున రెండు రెండవ బహుమానములు. 5000 చొప్పున మూడవ బహుమానములు 2.
రు 10 ల ప్రతి ఒక వరుసకున్ను	మొదటి బహుమానం రు 2,500. 1250 రూపాయల చొప్పున రెండవ బహుమానములు 2. రు 500 ల చొప్పున అయిదు మూడవ బహుమానములు. రు 250 చొప్పున పది నాల్గవ బహుమానములు.

తిరిగి 1945 జనవరి 16-వ తేదీనుంచి బహుమతీ పత్రాలు అమ్మబడవు. ఇవి, రిజర్వుబ్యాంకుయొక్కగాని, ఇంపీరియల్ బ్యాంకుయొక్కగాని ఆఫీసులలోనూ, ఇండియా ప్రభుత్వపు ట్రెజరీలలోనూ, సబ్ ట్రెజరీల లోనూ దొరకును.

ఇండియా ప్రభుత్వపు ఆర్థిక శాఖవారి ప్రకటన

Edited, Printed & Published by S.SambhuPrasad at the Andhra Patrika Press, 7 Thambu Chetty St., Madras